
ఆంధ్రపత్రిక

The Andhra Patrika, Madras, } Regd No. 1118, Vol, 34 No 133 FRIDAY 5th SEPTEMBER 1947 వెల ఒక అణా { Founder: K. Nageswara Rao

58 గంటల ఉపవాసానంతరం గాంధిజీస్థితి

'ప్రతీకారప్రయత్నమును విడనాడుడు'

నిగ్రహము చూపవలెనని శరణాగతులకు సర్దార్ వల్లభాయ్ పటేల్ హితవు



న్యూఢిల్లీ, సెప్టెంబరు 3: 'సరిహద్దు కావల నున్న మన మిత్రులకు సహాయము చేయుటలో మనము సర్వశక్తులు వినియోగింపవలసి యున్నది. ప్రతీకారముచేయు ప్రయత్నము, కసితీర్చుకొను ప్రయత్నము మనశక్తులను ప్రశాంతపరిస్థితులను నెలకొల్పు బాధ్యతపైకి మరలించును. దేశము ప్రశాంతముగా నుండనియెడల సహాయ కార్యములను సమర్థముగా నిర్వర్తించుట అసాధ్యమగును' అని నేటిరాత్రి లాహోరు నుండి ఢిల్లీ తిరిగివచ్చిన భారత హోంశాఖ మంత్రి సర్దారు వల్లభాయి పటేలుగారు ఒక ప్రకటనలో చెప్పుచున్నారు.

శరణాగతుల యెంతనిగ్రహము చూపవీలగునో అంతనిగ్రహము చూపి సహాయముచేయు మహాత్కార్యమును, ఆపదలో నున్నవారిని యితర ప్రదేశములకు పంపు మహాత్కార్యమును దీక్షతో, పట్టుదలతో కొనసాగించుటకు తగిన పరిస్థితు లేర్పడు నట్లు చేయవలెనని సర్దారు కోరుచున్నారు.

ప్రకటన పూర్తి పాఠము

"లాహోరునుండి నేనిప్పుడే తిరిగివచ్చినాను. పంజాబులో నిరాలస్యముగా ప్రశాంత పరిస్థితులను నెలకొల్పు మార్గముల రయుటకును, తూర్పు, పడమర పంజాబుల రెంటియందును విభిన్న స్థలములలో వందలకొలది, వేలకొలది సమావేశమై యున్న శరణాగతులను శీఘ్రముగా పంపి వేయు విషయము నాలోచించుటకును సమావేశపరుపబడిన ఉభయ అధినివేశ ప్రభుత్వ ప్రతినిధుల సభలో పాల్గొని నేను లాహోరు వెళ్లియుంటిని. సభవారి నిర్ణయములు

2 వ పేజి చూడుడు

బల్గేరియా విషయమై తగాదా

వాషింగ్టను, సెప్టెంబర్ 3: "బల్గేరియా పార్లమెంటులో ప్రతిపక్షముల నాయకుడు నికోలా పెట్రోఫ్‌ను అరెస్టుచేసి జరిపిన విచారణ; విధించిన మరణశిక్ష చాలా ఘోరంగా ఉన్నవి. దీనినిబట్టి ఒక్కడున్న ప్రతినిధి ప్రభుత్వము లేనట్లు కనబడుచున్నది. అమెరికా, బ్రిటన్లుకోరినట్లు ఆ విచారణవిషయమై చర్చతీసుకొనకపోవటం యాల్టా ఒడంబడికకే విరుద్ధం" అని రష్యాను విమర్శిస్తూ అమెరికా రెండవసారి లిఖిత అసమ్మతిని సోవియట్ ప్రభుత్వానికి అందచేసినది. బల్గేరియా రాజకీయపరిస్థితిపై బ్రిటన్, అమెరికాలతో కలిసి చర్చించవలసినదిగా రష్యాను అమెరికా ఆ సందేశంలో కోరినది.


బుధవారం అర్ధరాత్రి మైసూరు కాంగ్రెస్ నాయకుల అరెస్టు

స్వపరిపాలనాసంపాదనకు ప్రారంభమైన ఉద్యమాన్ని అణచివేయడానికి ప్రభుత్వ చర్యలు

బెంగళూరు, సెప్టెంబరు 4: సెప్టెంబరు 1 వ తేదీన సత్యాగ్రహము ప్రారంభించిన యావన్మంది కాంగ్రెసునాయకులను అరెస్టుచేయడానికి మైసూరు ప్రభుత్వమువారు ఉత్తరువులను జారీచేసిరి. అర్ధరాత్రము అయిన కొన్నిపటికి సత్యాగ్రహ ప్రథమ నియంత అయిన చెంగల్రాయరెడ్డితో సహా అరెస్టుచేయడానికి వారింటి వద్దకు పోలీసులు మోటార్లతో పోయి పట్టుకొనిరి. మైసూరురాజ్యములో ఇంకా ఇతరభాగాలలో అరెస్టులకు సంబంధించినవర్తమానాలు ఇంకాయిక్కడికి చేరలేదు.

ప్రజాశాంతి భద్రతకు భంగము కలగకుండా ఉండేటందుకుగాను ప్రజాశాంతి రక్షణ శాసనము 3 సెక్షన్ క్రింద నాయకులను అరెస్టుచేసినారు. బెంగళూరు నగరములో కాంగ్రెసు నాయక ప్రముఖులను యావన్మందిని అరెస్టుచేయడానికి వారంట్లు పుట్టినవి. మైసూరుపట్టణములో అగరము రంగయ్యతో సహా ఎనిమిది మంది కాంగ్రెసు నాయకులను అరెస్టుచేసినారు. మైసూరు సంస్థానము అంతటా కాంగ్రెసు నాయకులను అరెస్టుచేయుటకు ఉత్తరువులు జారీఅయినవి. జిల్లా పోలీసు సూపరింటెండెంటు ఒక పోలీసు పటాలముతో రాత్రి ఒంటిగంటన్నరకు కె. టి. భాష్యమ్ ఇంటిదగ్గరకువచ్చి కాంగ్రెసు కార్యాలయములో నున్న యావన్మంది కాంగ్రెసు వర్కింగ్‌కమిటి సభ్యులను అరెస్టుచేసినారు. అక్కడనుంచి పోలీసువారు మైసూరు సంస్థాన కాంగ్రెసు అధ్యక్షులున్నూ మొదటి నియంతయున్నూ అయిన కె. చెంగల్రాయరెడ్డి యింటికిపోయి ఆయనను అరెస్టుచేసినారు.

ఈ అరెస్టులవల్ల ఏవయినా ప్రమాదములు పుట్టవచ్చునన్న అనుమానమువల్ల భారీయెత్తున పోలీసు బందోబస్తు చేసినారు.



శ్రీ కె. చెంగల్రాయ రెడ్డి

బుధవారంకంటే గురువారం చాలా నీరసంగాఉన్నట్లు దిన్షామెహతా ప్రకటన

పట్టణపరిస్థితులనుగురించి మహాత్మునితో కృపలానీ, రాజగోపాలాచారిగార్ల చర్చ

కలకత్తా, సెప్టెంబరు 4: మహాత్మాగాంధీ బుధవారంరాత్రి అంతా విశ్రాంతిగా నిద్రించినట్లు తెలుస్తున్నది. అయినా నిన్నటికంటే చాలా బలహీనమయ్యారు. కంఠస్వరంమరింత క్షీణించింది. ప్రాతఃకాలప్రార్థనలో మామూలుగానే పాల్గొన్నారు.


ఇవ్వాళ ఉదయం ఆరుంబావుకు డా॥ దిన్షా మెహతా ఈక్రింది ప్రకటన చేశారు.

"ఈఉదయం ఆరుంబావుతో మహాత్ముని నిరశనవ్రతం రెండురోజులపైన పదిగంటలుగడిచాయి.

"మొత్తంమీద ఆయన గతరాత్రి సుఖంగానే గడిపారు. ఇంతవరకూ ఆయన పచ్చి మంచినీళ్లు పుచ్చుకో గలుగుతున్నారు. నిన్నటల్లా మొత్తం 48 ఔన్సులనీళ్లు పుచ్చుకో గలిగారు. ఇంతవరకు ఉప్పుగాని సోడాఉప్పుగాని తీసుకోలేదు.

ఏమైనా నిన్నటికంటే బలహీనమైనట్లు స్పష్టంగా తెలుస్తోంది. నాడి తీవ్రత హెచ్చింది."

ఆయన క్రమశః బలహీనమవుతున్నప్పటికీ ఉత్సాహంగానే ఉంటున్నారు. సాధ్యమైనంతవరకూ సాధారణ దైనందిన కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఆయనకు సుఖంగానే నిద్రపడుతోంది.



గాంధీజీ ఆరోగ్యాన్నిగూర్చి ఈరోజు వెలువడిన చిట్టచివరి ప్రకటనను బట్టి ఆయనకు ఉపవాస సమయాల్లో మామూలుగా వస్తూ వుండే అస్లు ప్రకోపాది దుర్లక్షణాలేవీ ఇంతవరకూ రాలేదనీ, అయినా అవి త్వరలోనే బహుశా ఇవాళే కనిపించవచ్చునని, డా॥ దిన్షా మెహతాగారు అభిప్రాయపడుతున్నారనీ తెలుస్తున్నది.

నిన్న తమ్ము చూడడానికి వచ్చినవారితో మహాత్మజీ కలకత్తాకు స్వాస్థ్యం కలిగించాలంటే ఆత్మాహుతి అర్పించడంకంటే మరొకమార్గం తనకు తెలియలేదని అన్నారు.

ఇది ఇట్లా ఉండగా కలకత్తాలో నిన్న చాలా చెప్పుకోదగిన అభివృద్ధి కనిపించింది.

బుధవారంనాడు రాష్ట్రపతి ఆచార్య కృపలానీ కలకత్తా చేరుకున్నారు. ఆయనా, రాజాజీ గాంధీజీతో కొంచెంసేపు సంభాషించారు. ఆ తర్వాత గాంధిజీ ఉపవాసదీక్ష విరమించేటట్లు చెయ్యడానికి మీ రేమైనా ప్రయత్నించారా అని అడగగా 'రాజాజీవీ ఆయనబుద్ధిని మార్చలేకపోతే నేనేంచెయ్యగలను?' అని కృపలానీ సమాధానమిచ్చారు.

రాజాజీ ప్రభృతులు గాంధీజీ గదిలోనుంచి బయటికిరావడంతోనే నిన్నటికంటే చాలాముందుగా దీపాలు తీసివేశారు. ఆ తర్వాత కూడా మహాత్మజీతో సురవర్ది, ఓస్మాన్ ప్రభృతులు కొంతసేపు సంభాషించారు. మహాత్మజీ కంఠస్వరం చాలా బలహీనంగా ఉన్నది.

ఎంత బలహీనంగా ఉన్నా గాంధీజీ సాధ్యమైనంతవరకూ తమ దైనందిన కృత్యాలు నిర్వహించుకుంటూ శే ఉన్నారు. వచ్చినదర్శకులను ఆదరించడమే కాక పగలల్లా హరిజన్ పత్రికకు వ్యాసాలు వ్రాయడంతోనే కాలక్షేపం చేస్తున్నారు. వీలైనంతవరకూ మాట్లాడడం తగ్గించి వినడంలోనే తృప్తి పడుతున్నారు. మరీ అవసరమయితే సమాధానాలు వ్రాసిఇవ్వడంకూడా జరుగుతోంది.

ప్రజల ఆదుర్దా

గాంధిజీ నిరశనవ్రతం ప్రారంభించింది మొదలు చాలామంది ప్రజలు ఆయన బసవద్దకువచ్చి దైన్యంతో అటూ ఇటూ తిరుగుతూ 'ఎల్లాఉంది? ఎల్లాఉంది?' అని ఆయన ఆరోగ్యాన్నిగూర్చి పదేపదే సశ్రద్ధంగా అడిగి తెలుసుకుంటున్నారు. చాలి

8 వ పేజీచూడుడు

ఖాన్ సోదరుల అరెస్టువదంతులు నిరాధారములని పాకిస్థాన్‌ప్రభుత్వ ప్రకటన

కరాచీ, సెప్టెంబరు 3: "డాక్టర్ ఖాన్ సాహెబ్, ఖాన్అబ్దుల్ గఫార్‌ఖాన్‌గార్లను అరెస్టు చేసినట్లు స్థానిక పత్రికలలో ప్రకటితమైన వార్తలకు ఎట్టి ఆధారమూ లేదని సరిహద్దు ప్రభుత్వవర్గాల్లో విచారింపగా తెలిసింది." అని పాకిస్తాన్ ప్రభుత్వం నేడొక ప్రకటన చేసినది.

ఖాన్ సోదరులను అరెస్టు చేసి కాపలాతో కరాచీ తీసుకువచ్చినట్లు వదంతులు నగరమంతా వ్యాపించినవనీ, ప్రజలు కలవరపడుతున్నారనీ ఈ అరెస్టు వదంతుల గురించే మాట్లాడుతూ ఉన్నారనీ ఆంధ్రపత్రికా కరాచీ విలేఖరి 3 వ తేదీ ఉదయం టెలిగ్రాం ఇచ్చారు.

మద్రాసులో గత ఆదివారం ఇలాగే వదంతులు ప్రచారమైనవి.

కడచిన అర్ధరాత్రినుండి కలకత్తాలో సంపూర్ణమైన శాంతి

కలకత్తా, సెప్టెంబరు 4: కడచిన అర్ధరాత్రినుండి యింతవరకు యేవిధమైన సంఘటన సంభవించలేదని, నగర పరిస్థితి ప్రశాంతంగానే ఉందనీ, పోలీసు కార్యాలయాలనుంచి అందిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది. పశ్చిమబెంగాల్ గవర్నర్ శ్రీయుత రాజగోపాలాచారి నగరమంతటా పర్యటన సాగిస్తున్నారు.


సంక్షుభిత ప్రాంతాల్లో పశ్చిమబెంగాల్ గవర్నరు రాజగోపాలాచారిగారి పర్యటన

కలకత్తా, సెప్టెంబరు 3: ఈరోజు అంతా కలకత్తాపరిస్థితులు హద్దు మీరకుండా ఉన్నవి. కొద్ది సంఘటనలు మాత్రమే సంప్రాప్తము అయినవి.

వర్గ వైషమ్యాలు తొలగిపోయి శాంతిస్థాపనముకోసము గాంధిమహాత్ముడు అవలంబించిన ఉపవాసదీక్ష మూడవదినము ఆరంభము అయినది (ఇందుకు సంబంధించిన వార్తలు వేరే ప్రచురితమైనవి.)

కాంగ్రెసు అధ్యక్షుడు ఆచార్య కృపలానియున్నూ పశ్చిమబెంగాలు గవర్నరు సి.రాజగోపాలాచారియున్నూ గాంధీమహాత్ముణ్ణి సందర్శించి సంభాషించినారు.

గాంధిజీ దగ్గరకు రాకపూర్వమే గవర్నరు రాజగోపాలాచారి నగరము అంతా తిరిగి చూచినారు.



పోలీసు కార్యస్థానము వారు తెలియజేసిన దానినిబట్టి ఈ రోజు సాయంత్రము ఏను గంటలలోపల ఐదుగురు చచ్చిపోయినట్లుగానూ 19 మంది గాయపడ్డట్లుగానూ తెలుస్తూ ఉంది. శాంతిస్థాపకుల ఊరేగింపులను రెండుసార్లుగూండాగులు ఎగురకొట్టినట్లుగా తెలుస్తున్నది.

ఆరు పోలీస్‌స్టేషన్ల కింద ప్రాంతాలలో అమలుపరిచిన కర్ఫ్యూను మరి ఒక వారమువరకూ పొడిగించినారు.

మచీపర ప్రాంతములో ఒకచోట ఈ రోజున సాయంత్రము ఆరు గంటలనుంచీ కర్ఫ్యూను అమలుపరచినారు.

(8వ పేజీ చూడుడు)

తాముసురక్షితంగాఉన్నామనిప్రజలు హామీయిస్తేనే ఈదీక్ష విరమణ

చూడవచ్చిన యువకులకు గాంధిజీ ప్రకటన

కలకత్తా, సెప్టెంబరు 4: కలకత్తానగరంలోని, హిందువులు, ముస్లింలు నావద్దకు వచ్చి, తాము సురక్షితంగా ఉన్నామని తమ కేమీ భయంలేదని హామీ యిచ్చినప్పుడే నేను ప్రాయోపవేశ దీక్షను విరమిస్తాను" అని తన్ను సందర్శించవచ్చిన యువకులు దీక్షావిరమణను అర్థించగా వారికి గాంధీజీ పైవిధంగా సమాధానమిచ్చారు.

కడచిన అర్ధరాత్రినుండి నగరంలో యేవిధమైన సంఘటన సంభవించలేదు గనుక, మీ ప్రాయోపవేశదీక్షను విరమించండి అని యీ యువకులు మహాత్ముని అర్థించారు. వీరు, బెలియఘాట్, మధ్య కలకత్తాలకు చెందిన పిల్లలు.

సెప్టెంబరు 4

కలకత్తా క్రిందటి పన్నెండుగంటలు ప్రశాంతంగా ఉంది. ఈ శాంతి ఇలాగే ఉంటుందా? గాంధిజీస్థితి మరింతక్లిష్టం గాకపూర్వమే ప్రాయోపవేశాన్ని విరమింప వీలవుతుందా? క్షణ క్షణం ప్రజల ఆందోళన అధికమౌతున్నది. ఈ శాంతిని స్థిరపరచడానికి గాంధిజీ సురక్షితంగా ఉపవాసాన్ని విరమించేటట్లు చేయడానికి నాయకులు విరామం లేకుండా ప్రయత్నిస్తున్నారు.

సెప్టెంబరు 6 న దేశం అంతటా ప్రజలుప్రాయోపవేశం చేయాలని సురవర్ది విజ్ఞాపించారు.


కలకత్తాకు స్నేహితులెవరూ రావలదని మహాత్మాజీ విజ్ఞప్తి

కలకత్తా, సెప్టెంబరు 4: మహాత్మాగాంధీ సహాయానికై కలకత్తాకు రావడానికి అనుమతించవలసిందని కోరుతూ ఎక్కడెక్కడి స్నేహితులూ గాంధిజీకి ఉత్తరాలూ తంతివార్తలూ పంపుతున్నారు. మహాత్మా గాంధీ వారందరూ అల్లా వచ్చినట్లయితే పరిస్థితులు క్లిష్టతరం కాగలవని ఇందు మూలంగా హెచ్చరిస్తున్నారు. తమ్ము చూచేందుకు తగిన వైద్య సహాయమూ, అవసరమైన పరిచారక స్నేహితులూ చాలామంది ఉన్నారనీ అందుచేత ఇంతకంటే ఎక్కువగా దైహిక సహాయం తమకేమీ అవసరంలేదనీ ఆయన తెలియచేస్తున్నారు. ఆశ్రమవాసులతోపాటు ఈ సమయంలో గాంధీకి దగ్గరలో ఉండాలని వాంఛిస్తున్న స్నేహితులందరూ ఆయన్ను సరిగా అర్థం చేసుకుని ఆయన ప్రార్థనను మన్నించి కలకత్తాకు వచ్చి పడకుండా ఎక్కడివారు అక్కడే ఉండాలని ఆయన కోరుతున్నారు. ఇప్పుడు ఆయా స్నేహితులందరూ చేయవలసిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ ఉండడం ద్వారానే ఆయనకు ఎక్కువ సహాయం చేసినవారవుతారని వారు అభిప్రాయపడుతున్నారు.

తాము మిక్కిలి సుఖంగా ఉన్నామనీ, భగవంతునిలో సంపూర్ణ విశ్వాసం ఉంచి భారమంతా ఆయనపై వదలివేశామనీకూడా చెప్పాలని గాంధీజీ వాంఛిస్తున్నారు.

సెప్టెంబరు 6 వ తేదీన యావన్మందీ ఉపవాసదీక్షవహించాలి

కలకత్తాలో శాంతిసామరస్యాసాధనకై సురవర్ది విజ్ఞప్తి



కలకత్తా, సెప్టెంబరు 4: సెప్టెంబరు 6వ తేదీశనివారం దేశీయులు యావన్మందీ ఉపవాసదీక్షబూని, నగరంలో ప్రస్తుత హింసాకాండ సమసిపోయి, అతివేగంగా మత సామరస్యం నెలకొనాలని భగవంతుని ప్రార్థించాలి' అని బెంగాల్ మాజీ ప్రధాని హెచ్. యస్. సురవర్ది విజ్ఞప్తిచేశారు.

హిందువులు ముస్లింలు పరస్పరైక్యభావంతో, అన్యోన్యం అన్నదమ్ములవలె కలసి సౌఖ్యవంతంగా జీవించినరోజులు మళ్లీ రావాలంటే, ప్రతీకారప్రతిహింసాభావాలకు మనం స్వస్తిచెప్పాలి. మన పాపపంకిలాన్ని క్షాళనచేసుకొని, భగవంతునిగూర్చి తపస్సుచేయడం ఆవశ్యకం.

ఉద్రేకాలూ ఆవేశాలకు లోనుగాక, యావన్మందీ ఒక కట్టుబాటుకు లోబడి ఉండాలి. శాంతిపునఃస్థాప నాయకత్వాల అవ్వనించి తోడ్పడాలి. హత్యలను, గృహదహనాలను, దోపిడీలను చేసే కటిలాత్ములు తమ చర్యల మూలకంగా యితర ప్రాంతాలలోని స్వజాతీయులు, హిందువులుగా నివ్వండి, ముస్లింలుగా నివ్వండి ఆపద్విపత్తులకు లోనుగాగలరనీ, యావద్భారతం హింసాజ్వాలలో పడిపోతుందని తెలుసుకోవాలి.

శాంతిసామరస్యాలకు శాంతి స్థాపకులు శుక్రవారంనాడు ప్రతి మసీదులోను, ప్రత్యేక ప్రార్థనలు జరపాలని సురవర్ది విజ్ఞప్తి చేశారు.

జపాన్ కంట్రోల్‌సంఘం

టోకియో, సెప్టెంబర్ 3: మిత్రరాజ్యాల జపాన్ కంట్రోలుసంఘ సమావేశములో అమెరికా రష్యా ప్రతినిధుల మధ్య మళ్ళీ వాగ్వాదం చెలరేగినది. ఈ సంఘాన్ని సోవియట్ యూనియన్ తన ప్రచారానికి వినియోగించుకుంటున్నదని సంఘాధ్యక్షుడు, అమెరికా ప్రతినిధి విన విలియం సెబాల్డు నిందించాడు.

కంట్రోలు సంఘానికి ప్రత్యేక నివేదికలను పంపకుండా అమెరికా ఉంటోంది. సుప్రీంకమాండర్ పై రష్యన్ ప్రతినిధి కిస్లెంకో అమెరికాను నిందించిన తరవాత అమెరికన్ ప్రతినిధి ఈ ఆరోపణ చేశాడు.

"ప్రత్యేక నివేదికలను పంపే అవసరం లేదని నిర్ణయించినది జపాన్ సుప్రీంకమాండర్ మెకార్దర్. నిబంధనరీత్యా కంట్రోలు సంఘం అతని నిర్ణయాలను అనుసరించవలసి యున్నది" అని అమెరికా ప్రతినిధి వాదించాడు.

గుంటూరు పంచాంగం

సర్వజిత్ సం॥ ని.శ్రావణ బ॥ పంచమి 1947 ఇం॥ సెప్టెంబరు 5 శుక్రవారం
ప॥ పంచమి రా 12 18 అశ్వ ప 1 27 వర్జ్యం ప 9.22 ల 11-0 కు.
బ॥ షష్ఠి సెప్టెంబరు 6 శనివారం ష॥ షష్ఠి రా 11 28 భర. ప1-35 వర్జ్యం రా 1-26 ల 8-1 కు.

ఆంధ్రపత్రిక

సర్వజిత్ సం॥ ని. శ్రావ బ॥ పంచమి శుక్రవారము

పంజాబులో శాంతి స్థాపనకు యత్నము

పంజాబు రాష్ట్రములు రెంటి యందు శాంతిస్థాపన నిమిత్తము, ఆ రాష్ట్రమంత్రులు, గవర్నరులు, పాకిస్థాన్, భారత ప్రధానులు సమష్టిగ సమావేశమై చేసిన నిర్ణయములు, ఆ ప్రాంతములం దేర్పడిన దుర్భర విషాదపరిస్థితిని కొంత వరకు బాగుపరచునని ఆశింప వచ్చును. గతమున సంభవించిన సంఘటనల మూలమున బాధితులకుగాని, తదితరులకుగాని పరిస్థితులు ఒక పట్టున అభివృద్ధి చెందునని విశ్వాస మేర్పడజాలదు. ఉభయప్రభుత్వ సమష్టి యాజమాన్యమున ఉన్న పంజాబు సరిహద్దు సేనను రద్దుచేసి ఎవరి సరిహద్దు ప్రాంత రక్షణ వారే స్వయముగా వహించుటవల్ల పరిస్థితి చక్కబడుటకు అవకాశమున్నది. సెయిల్ కోట నుండి అమృతసర్ వచ్చుచున్న సిక్కు బాధితుల రక్షణ విషయమున పంజాబు సరిహద్దు సేనలోని ముస్లిము సైనికులు చూపిన వైఖరి ఇందుకు నిదర్శనము. ముస్లిము దుండగులు, సిక్కు, హిందు కాందిశీకులను హత్యచేయుట ప్రారంభించినను, ముస్లిము సైనికులు రక్షణ ఇవ్వక, మెదలక యూరకుండిరి. వారి సేనాధిపతి ఆజ్ఞను లెక్కచేయలేదు. సరిహద్దు సమష్టి రక్షణ సైన్యము రద్దుచేయబడినది కాబట్టి ఇట్టి సంఘటనలు ఇక సంభవించక పోవచ్చును. దాని తరువాత పెద్దసంఘటనలు జరుగక పోవుటకూడ పరిస్థితులు చక్కబడుననుటకు సూచన. పాకిస్థాన్, భారతప్రధానుల పర్యటన కొంతవరకు బాధితులకు ఉపశాంతిని, నమ్మకమును కలుగచేసిన ట్లున్నది. బుధవారము ఉభయ ప్రభుత్వ ప్రతినిధులు చేసిన నిర్ణయములు హృదయపూర్వకముగ అమలుజరిపిన శాంతిస్థాపించబడ వచ్చును. పంజాబు లందు జరిగిన దురంతములకు, సరిహద్దుల గురించిన రాడ్‌క్లిఫ్ నిర్ణయము మూలమని అనుకొను చున్నారు. ఆ నిర్ణయము తమకు అన్యాయము చేసినప్పటికీ దానికి కట్టుబడి యుందెదమని ముస్లిము నాయకులు ప్రకటనలు చేసిరి. కాని పశ్చిమపంజాబు ముస్లిములు తమనాయకుల వైఖరిని అంగీకరించినట్లులేదు. తూర్పు పంజాబు సరిహద్దును రెండువందల మైళ్ల పొడుగున బలాత్కారముగ ఆక్రమించిరి. అక్కడి సిక్కులు హిందువులు, ఆస్తిపాస్తులనువదలి, తమ ప్రాణములను దక్కించుకొనుటకు పారిపోవలసి వచ్చినది. ఇపుడా ప్రాంతముల గురించి ఏమీ నిర్ణయించినట్లు లేదు. ఏమి నిర్ణయించనున్నారో తెలుపుట ముఖ్యముగా అవసరము.

దేశరాష్ట్ర విభజనవల్ల హిందూముస్లిము సమస్య పరిష్కారముకాదని, కాలేదని పంజాబు సంఘటనలు స్పష్టముచేసినవి. దేశ విభజన ఇట్టి ఘోరాతిఘోరస్థితికి దారితీయునని, దానికి అంగీకరించిన జాతీయ నాయకులు ఊహించియుండరు. జూన్ మాసమున కున్న దుస్థితే వారిదృష్టియందుండి అదితొలగిపోవలెనను భావమే వారి అంగీకారమునకు మూలము. కాని ఇపుడు అంతకన్న దారుణస్థితి నేర్పడినది. లీగు నాయకులు దీనిని ఊహించలేదనుట శక్యము. ఉభయపక్షములు అల్పసంఖ్యాకులు నదలిపోవుట యుండదని ప్రకటించిరి. కాని వెనుక ఒకప్పుడు జనాభా మార్పు అవసరమని జిన్నాగారు చెప్పి యుండకపోలేదు. జనాభా మార్పిడి అనువేసుతో జరుగక పోయినప్పటికీ శరణార్థులను అన్య రాష్ట్రమునకు చేర్చుటతో వాస్తవమునకు అదే జరుగుచున్నది. తమది కేవలము ముస్లిమురాజ్యము కాదని పాకిస్థాన్ ప్రభుత్వము చెప్పకపోవచ్చును. కాని తమ ప్రభుత్వము చర్యతీసికొనకపోవుట గమనించి, ముస్లిము ప్రజ దాని స్థాపనకు సంకల్పించినట్లున్నది. ఉభయ పంజాబులు 10 లక్షల మంది జనాభాను మార్పిడి చేసికొనవలసి యున్నదనుటలో అర్థమేమిటి? వీరు శరణార్థులే కావచ్చును. అయినప్పటికీ జనాభా మార్పిడే అనవలసి యున్నది. "దేశమును విభజించవలెనని అనుకొనినపుడు, మొట్టమొదటనే జనాభా మార్పిడికి ఎందుకు ఏర్పాటుచేయలేదు. ఇపుడు మాఅవస్థను చూచుచున్నారుకదా!" అని శరణార్థి అయిన ఒక గ్రామస్త్రీ ప్రధాని నెహ్రూకు వేసిన ప్రశ్న సమంజసమైనదిగనే కనుపించగలదు. నేటి దారుణఫలితములను చూచినపిమ్మట ఆయమ వేసిన ప్రశ్న అందరిమనస్సునందు ప్రతిధ్వనించుచూ యుండును. పండిత నెహ్రూ ఆయమ వేసిన ప్రశ్నకు సమాధాన మివ్వలేదు. ఇవ్వలేదు కూడను. దేశవిభజన కోరినది నెహ్రూకాక 'అన్యులని ఆమె ఎరుగదు. నేడు ఆమె, ఆమెను పోలినవారు అనుభవించుచున్న బాధ తప్పుననుఆశతోనే నెహ్రూ, ఆయన సహచరులు దేశవిభజనకు అంగీకరించిరి. ఈ విషాద సంఘటనలన్నిటిని చూచిన విభజన కర్త జిన్నాగారి మనోభావ పరంపర ఎవిధముగ నుండునో?

పరిస్థితు లింత దారుణస్థితికి వచ్చినను ప్రతీకార విధానము మాత్రము అనుసరణీయము కాదు. మిగిలిన ఫలితములు ఎటులున్నప్పటికీ దానివల్ల శరణార్థులకు అవశ్యము జరుగవలసిన సహాయమునకు భంగము కలుగగలదు. వేల ప్రజలు ఇంకను దారియందున్నారు. లక్షలను తీసికొని రావలసియున్నది. ఈ దేశమునకు లొంగిన, వారిమెడ స్వీకరింపవలసిన ధర్మమునకు, వారికి చేయగలిగిన కించిత్తు సహాయమునకు అవరోధము ఏర్పడక మానదు. శరణార్థులకు తగిన ఉపశాంతిని, రక్షణ సహాయములను ఏర్పాటు చేసి వెనుక దిగబడిపోయిన వారు ప్రమాదము లేకుండ వానుభవించుచున్న బాధనుండి ఎయట పడునట్లు చూచుట మన ప్రథమ కర్తవ్యము. సర్దార్ పటేల్ చెప్పినట్లు, ఈ పని పూర్తి అయిన పిమ్మటనే, "మనకు తగిలిన గాయములు నయమగునకు, మనకు జరిగిన అన్యాయ పరిహారమును పూనుకొనవలసియున్నది."

పంజాబులో శాంతి స్థాపన

లాహోరు సమావేశ నిర్ణయాలు

లాహోరు, సెప్టెంబరు 3: భారత యూనియన్ ప్రభుత్వ ప్రధాని, రక్షణ శాఖామంత్రి, పాకిస్థాన్ ప్రభుత్వ ప్రధాని, రాకపోకల శాఖామంత్రి, ఉభయ పంజాబులలోని సంక్షుభిత ప్రాంతాలలో తమ పర్యటనను ముగించుకొని, లాహోరు ప్రభుత్వ కార్యాలయంలో యీ రోజున సమావేశమైనారు.

ప్రాక్, పశ్చిమ పంజాబులలో, శాంతి భద్రతల నెలకొల్పడానికి, శరణాగతులను కాందిశీకులను సురక్షిత ప్రదేశాలకు కొనిపోవడానికి, యేయే కట్టుదిట్టమైన చర్యల నవలంబించాలో నేటిసమావేశంలో నిర్ణయింప బడినాయి.

ఈ సమావేశానికి భారత ప్రభుత్వ హోంశాఖామంత్రి సర్దార్ వల్లభాయి పటేల్ పాకిస్తాన్ ఆహారశాఖా మంత్రి గజ్నఫర్ అలీఖాన్, భారతయూనియన్ సైన్యసేనాని సర్ రాబ్‌లాక్‌హార్ట్, పాకిస్తాన్ సేనాని సర్ జనరల్ గని ఉభయ పంజాబు రాష్ట్రాల గవర్నర్లు ప్రధానులు గూడా హాజరైనారు.

అరాచకాన్ని నిర్మూలిస్తూ, దుండగీంఢ్రను శిక్షిస్తూ, ఉభయ పంజాబు రాష్ట్రాలలోనూ, శాంతి భద్రతలను వెంటనే నెలకొల్పాలనే తమ పూర్వనిశ్చయాన్ని సమావేశంలో పాల్గొన్న పెద్దలు పునరుద్ఘాటించారు" అని సమావేశానంతరం వెలువడిన ప్రకటనలో తెలియజేయబడింది.

తమ తమ ప్రాంతాలలో, ముస్లిం, ముస్లిమేతర శరణాగతులు, కాందిశీకుల సంరక్షిస్తూనారికి తగిన ఆహారాన్ని, ఇతర జీవితావసర వస్తువుల నుయిచ్చి పోషించే భారాన్నికనే, ప్రాక్ పశ్చిమ పంజాబు ప్రభుత్వాలు స్వీకరించాయి. పశ్చిమ పంజాబునుండి తూర్పు పంజాబుకు, తూర్పు పంజాబ్‌నుంచి, పశ్చిమ పంజాబుకు కాందిశీకులను,తగినరక్షణ బందోబస్తుతో పాకిస్థాన్ భారతీయ యూనియన్ సైనికాధికారులు పంపుతారు. చట్టవిరుద్ధంగా ఆక్రమించుకొన్న ఆస్తిని యే పరిస్థితుల్లోను సమ్మతించమని, భారతయూనియన్, పాకిస్తాన్ ప్రభుత్వాలు, ఉభయ పంజాబు రాష్ట్ర ప్రభుత్వాలు యిదివరకే ప్రకటించాయి. శరణాగతుల ఆస్తిపాస్తులను సురక్షితం చేసేందుకు రక్షణాధికారులను నియమించడానికిగూడా యీ ప్రభుత్వాలు అంగీకరించాయి.

అపహృతులైన స్త్రీలను, పిల్లలను తిరిగి వారి వారి కుటుంబాలకు చేర్పగింత పెట్టడానికి, యీ అపహృత స్త్రీ శిశువుల ఆచోకి కనిపెట్టేందుకు తమ తమ ఉద్యోగాలు శాయశక్తుల కృషిచేసేటట్లు చేయడానికి, యీ ప్రభుత్వాలు నిశ్చయించాయి.

విధ్వంసమైన పవిత్ర దేవాలయాల పునర్నిర్మాణం ప్రభుత్వ వ్యయంతో జరుపుటకు ఉభయ ప్రభుత్వాలు అంగీకరించాయి.

బలాత్కార మతాంతరీకరణాలు, రాక్షస వివాహాలు చెల్లవని ఉభయ కేంద్ర ప్రభుత్వాలు నిర్ణయించాయి. ఈ సంయుక్త సమావేశములో జరిగిన నిర్ణయాలను ఆచరణలో పెట్టే నిమిత్తం ఉభయ పంజాబు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వీలైనంత సన్నిహిత సంబంధం నెలకొల్పాలనిగూడా నిశ్చయం జరిగింది.

శరణాగతులకూ, కాందిశీకులకు సంబంధించిన సమాచారాన్ని వారి రాకపోకలను పరస్పరం తెలయజేస్కోడానికి, ఉభయ రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరితో ఒకరు తోడ్పడతాయి.

తూర్పు పంజాబు రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల కుటుంబాలు పశ్చిమ పంజాబులోనూ పశ్చిమ పంజాబు రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల కుటుంబాలు తూర్పు పంజాబులోనూ చిక్కుపడి ఉన్నాయి. ఆ విధంగా ఉన్న వారిని వారివారి రాష్ట్రాలకు వీలైనంత త్వరగా బదిలీ చేయడానికిగూడా ఉభయ పంజాబు ప్రభుత్వాలు అంగీకరించాయి.

పటేల్ హితవు

(1-వ పేజీ తరువాయి)

ప్రత్యేకముగా ప్రకటింపబడును. సభవారు నైకొనవలసిన చర్యలు, కావించిన నిర్ణయములు పరిశీలించవని నేను ప్రభుత్వమునకు చెప్పగోరుచున్నాను. ఎనప్పటికీ, నాకైనను, భారతముకేను, దీక్షతోను, పట్టుదలతోను, ఉభయ ప్రభుత్వముల పరిపాలనా యంత్రముయొక్క సర్వశక్తితోను అమలుజేసినప్పుడే అవి ఫలవంతము కాగలవు. లక్షలాది స్త్రీలు, పురుషులు, పిల్లలు ప్రమాదభూయిష్టమైన నివాస స్థానములనుండి సురక్షితమును, శాంతియుతమును అగు స్థావరములకు త్వరిత గమనమున పంపివేయుటే ఈ నిర్ణయముల సర్వోత్తమ లక్ష్యమైయున్నది.

ప్రభుత్వోద్యోగియుల విధి

ఇది మహత్తరమైనపని. పరిపాలనా సంబంధమగు యేర్పాటులన్నిటిని న్యాయబుద్ధితో, సమర్థతతో అమలుచేసినప్పుడే యిది సాధ్యమగును. ఆరోగ్యము చెడినను లెక్కజేయక ప్రధాని ఇందుకై తన యావచ్ఛక్తులను వినియోగించుచున్నాడు. గుర దృష్టవంతులగు పంజాబు సోదర సోదరీమణులకొరకు, విపదంబుధిలోనున్న పంజాబు సోదర సోదరీమణులకొరకు నిర్వర్తింపవలసిన ఈ పవిత్రబాధ్యతను నిర్వర్తించుటలో అలసత్వ మెంతమాత్రమును చూపవలదని నేను ప్రభుత్వోద్యోగుల నందరిని కోరుచున్నాను. ఈ మహత్తరమైన కార్యము జయప్రదము కావలసిన యెడల ప్రజల సహకారము అత్యవసరము. రైల్వేపనివారిచేనను, మోటారు పనివారిచేనను, ఆహారపరిభరా పనివారిచేనను అత్యంత భారమగు బాధ్యత మోపబడుచున్నది. ఈ బాధ్యతను వారు ధైర్యముతో, దీక్షతో యావచ్ఛక్తులతో నిర్వర్తించెదరని విశ్వసించుచున్నాను.

శరణాగతుల కర్తవ్యము

కాని, జనసామాన్యముపైనను, ముఖ్యముగా అదృష్టహీనులు యిదివరకే మన శిబిరములకు వచ్చిన శరణాగతులపైనను కలబాధ్యత ప్రత్యేకమైనది. వారిలో చాలమందికి కుటుంబ నష్టమేకాక, శారీరక బాధలు, అవమానములు, నాశనకృత్యములు... ప్రత్యేకముగా సంపూర్ణముగా గ్రహించుచున్నాను. మానవులు క్రూరమృగములకంటె కూడ హేయముగ నడుము ప్రవర్తించిన సమయమున వారు ... నరకబాధల ననుభవించి యున్నారు. ఐనప్పటికీ వారు ఒక్క విషయమును జ్ఞాపకముంచుకొనవలెను. ఇప్పుడు మనము మన శక్తులన్నిటిని పరిహద్దు కావలనున్న వారికి సహాయము చేయుటపై కేంద్రీకరింప వలసియున్నది. ప్రతీకారము చేయు ప్రయత్నమైనను, కనీసి తప్పించుకోనుయే ప్రయత్నమైనను మనకిప్పుడు ప్రశాంత పరిస్థితులను నెలకొల్పి, బాధ్యతపైకి మరలించును, దేశము ప్రశాంతముగా లేనియెడల సహాయకార్యములను సమర్థతతో నిర్వర్తించుట అసాధ్యము. కనుక ఎంతనిగ్రహము చూపవీలగునో, అంతనిగ్రహము చూపవలెనని ఈ మిత్రులను నేను కోరుచున్నాను. తమ కష్టానుభవములను వారు యింకను అచ్చట మిగిలియున్న వారి దుఃఖమును, ఉపద్రవమును హెచ్చించుటకు వినియోగింపరాదు. సహాయముచేయుట, లక్షలాది ప్రజలను యితర ప్రదేశములకు పంపివేయుట అను మహత్తరమైన కార్యమును సమర్థంగా, దీక్షగా జరుపుటకు అనువగు పరిస్థితులను కల్పించుటకు వినియోగింపవలెను అత్యవసరము. ఈ కర్తవ్యమునకు మొదట మనము హృదయపూర్వకముగా పూనుకొనవలెనుగాక! ఈ అవశ్య కర్తవ్యమును మనము నిర్వర్తించక పోయినయెడల అనివేకముకు పథమునకు నష్టమైన ప్రాణములకంటె యెక్కువ ప్రాణములు అంటువ్యాధుల వల్లను, రోగముల వల్లను కష్టములు సంభవించును కలదు. ఈ అవశ్యకర్తవ్యము సమాప్తమైనప్పుడే తగిలిన గాయములు మాన్పుట, జరిగిన అన్యాయములను తొలగించుట అను విషయముల పైకి మన దృష్టిని మరల్పగలము."

చెన్నరాష్ట్ర శాసనసభ సమావేశ కార్యక్రమము

చెన్నపురి, సెప్టెంబరు 4 చెన్నరాష్ట్ర శాసనసభ సెప్టెంబరు 16 వాదు సమావేశమగును. ... భారతీయ ప్రమాణము ... తరువాత, భారత స్వాతంత్ర్య సమరమున మహాత్మా గాంధీజీ అభినందించుచు ... తీర్మానము ... ప్రతిపాదించును. సభ్యుల ప్రశ్నలు, ముఖ్యమంత్రి ప్రకటన ... ఒక ప్రకటన చేయుదురు. ... బిల్లులు చర్చించబడును.

... 2 బిల్లులు ... పుచ్చుకొను.

అనధికార తీర్మానములను చర్చించుటకు సమావేశకాలములో ... ప్రత్యేకింపబడినవి.

హైద్రాబాదు సత్యాగ్రహం

తీవ్రతరం చేయడానికి సన్నాహాలు

పర్కాల్‌లో కొట్లాటలు

హైదరాబాదు, సెప్టెంబరు 3: నిజాం సంస్థాన కిసాన్ మజ్దూర్ పార్టీవారు, సంస్థాన కాంగ్రెస్ ప్రారంభించిన ఉద్యమాన్ని తమ చేతులలోకి తీసుకొని, కొనసాగించడానికి నిశ్చయించారు.

ఈ విషయమై వారీ దిగువ తీర్మానం చేశారు:

"గడచిన ఆరువారాలలో ఉద్యమం ఏవిధంగా నడచిందీ ఈ పార్టీవారు జాగ్రత్తగా పరిశీలించారు. ఉద్యమాన్ని తీవ్రతరం చేయడం ఆవశ్యకమన్న అభిప్రాయానికి వచ్చారు."

ఉద్యమ నిర్వహణలో కాంగ్రెస్ వారు అనుభవించిన కష్టనిష్ఠూరాలకు సానుభూతి తెలుపుతూ, కిసాన్ మజ్దూర్ పార్టీ సభ్యులు ఉద్యమంలో విరివిగా పాల్గొని, సమస్త త్యాగాలూచేసి ఉద్యమాన్ని విజయవంతం చేయాలనికూడా తీర్మానించారు.

పర్కాల్‌లో కొట్లాట

8 మంది మరణం, 32 మందికి గాయాలు

వరంగల్లుకు 20 మైళ్ళ దూరానవున్న పర్కాల్‌లో సెప్టెంబర్ 2 న మరి విషమకరమైన కొట్లాట జరిగి, 8 మంది మరణించడం, 32 మంది గాయపడడం సంభవించింది. గాయపడ్డవారిని హనుమకొండలోని ఆస్పత్రికి చేర్చారు.

ఆ చేక గ్రామాలనుంచి మూడు నాలుగు వేలమంది జనం ఒక సమూహంగా ఏర్పడి గాంధీలు, తుపాకులు, ఒడిసెలలు పుచ్చుకొని ఆరోజు మిట్టమధ్యాహ్నం మప్పుడు పర్కాల్ వెళ్లారట. అసఫియా పీనల్ కోడ్ 145 వ సెక్షన్‌ను ఉల్లంఘించి ఆ పట్టణాన్ని ముట్టడించారట. పట్నంలోని వివిధ మతాలవారు కలిసి ముట్టడిని ప్రతిఘటించడానికి ప్రయత్నించారట. ఇంతలో పోలీసువారు వచ్చి పరిస్థితిని అదుపులోనికి తీసుకురావడానికి ప్రయత్నించారట. అప్పుడు, ముట్టడి జరుపుతున్న సమూహంలోనివారు తుపాకీ పేల్చగా సబ్ ఇన్‌స్పెక్టరు అబ్దుల్‌హాజ్‌కు కొద్దిలో ప్రమాదం తప్పిందట. రెండవ గుండుకు ఒక కర్రవాడు గాయపడ్డాడట. ఇదైన తర్వాత సమూహం పట్నంలో ఒక మతస్థుల ఇండ్లను ముట్టడించారట. కొంత సేపటికి తర్వాత, పోలీసులు పరిస్థితిని అదుపులోనికి తీసుకు వచ్చారట. సమూహం తిరోగమించిందట. పట్నంలో అక్కడక్కడ పోలీసు, మిలిటరీ కాపలాలు ఏర్పాటు చేశారట. 150 అరెస్టులు జరిగాయట.

సికందరాబాద్‌లో 145-వ సెక్షన్

సికంద్రాబాద్‌లో సెప్టెంబర్ 4-వ తేదీనుంచి వారం రోజులపాటు 5 గురు కానీ అంతకంటె ఎక్కువ మందికానీ సమావేశం కారాదనీ, ఆయుధాలతో తిరగరాదని నిషేధిస్తూ అసఫియా పీనల్ కోడ్ 145-వ సెక్షన్ అమలు చేయబడినట్లు అధికార ప్రకటన వెలువడింది.

ఇద్దరు కాంగ్రెసువారి అరెస్టు

సెప్టెంబర్ 2-వ తేదీ ఉదయం హైదరాబాద్ పోలీసులు ఎస్. వి ఘోష్, త్రిలోక్‌నాథ్ అనే ఇద్దరు కాంగ్రెసు వారిని హైదరాబాదు రక్షణ నిబంధనల వశ పరించి అరెస్టు చేశారు.

ప్రజలలో భయభ్రాంతులు

సెప్టెంబరు 2-వ సికందరాబాద్‌లో శాంతికి భంగం కలగవచ్చునని ప్రజలు విభ్రాంతులై చాలా ప్రదేశాలలోని వారు అంతకన్నా భద్రమైన ప్రదేశాలకు తరలిపోతున్నారు. సికందరాబాద్ శాంతి సంఘంవారు 22 గంటల కర్ఫ్యూ అమలు చేయవలసిందని ప్రభుత్వాన్ని కోరారు. కాని ప్రభుత్వం ఆ కోర్కె పాటించలేదు.

బ్రిటనులో నిజాం సంస్థాన ఏజెంటు జనరల్

బ్రిటనులో నిజాం సంస్థాన ఏజెంటు జనరల్‌గా వుంటున్న నవాబ్ మీర్ నవాజ్ జంగ్ బహదూర్ గారిని అక్కడి నుంచి సంస్థాన ... ఇంగ్లాండులో ... సెప్టెంబరు 14-వ తేదీన లండన్ లోని ఇండియన్ హైకమిషనరు కార్యాలయంవారు ఈ బాధ్యతను కొంత వహిస్తారుకి దేవాడు.

పంజాబ్‌లో జనాభా పరటా

భారీ ఎత్తున జరుగవలసి వస్తుంది

లాహోర్, సెప్టెంబరు 2: "కాందిశీక రక్షణ సన్నాహాలు పెద్దఎత్తున ప్రారంభమయ్యాయి. ఈ జనాభా మార్పిడిలో అటూ కపటితులూ ఇటూ కపటితులూ మారవలసి ఉంటుంది. ఇంత పెద్ద జనాభా మార్పు ప్రపంచ చరిత్రలో మరెక్కడా జరిగి ఉండకపోవడంచేత దీనికి చారిత్రక ప్రాముఖ్యం వచ్చింది. ఇది సక్రమంగా సాగడానికి సివిలు మిలిటరీ అధికారులు కపటము నైపుణ్యం ఎంతో ప్రదర్శించవలసి వుంటుంది." అని కల్లోలిత పంజాబులో పండిత నెహ్రూతో పర్యటించిన పత్రికా విలేఖరులు ఇవ్వాళ వెల్లడించిన ఒక ప్రకటనలో అన్నారు.

ఆ ప్రకటనలో ఇంకా ఇల్లా ఉన్నది.

ఇవ్వాళ ఉదయమే రోడ్డుమీద బ్రహ్మాండంగా బయలుదేరిన కోలాహలం విని ఫతేకోట్‌లు నివాసులు ఆమాంతం నిద్రలేచారు. చూస్తే మిలిటరీ రక్షణతో వస్తున్న కాందిశీకులదళం కనిపించింది. ప్రభుత్వ సహకారంతో బయలుదేరిన మొదటి కాందిశీకుల జట్టు ఇదే. డి. ఎ. వి. కళాశాల శిబిరంలో బందిదొడ్డిలో ఉన్నట్లు పడి ఉన్న పదివేలమంది హిందూసిక్కులు ఇందులో ఉన్నారు. వీరందరినీ దాదాపు 70 ట్రక్కులలో తీసుకువస్తున్నారు. స్త్రీలూ, పురుషులూ, బాలబాలికలూ తమతమ సామాన్లతో ట్రక్కులమీదా, కొన్ని వేల గాడిదబండ్లమీదా, ఎడ్లబండ్ల మీదా మంచాలూ, కుర్చీలూ, పెట్టెలూ వేసుకునివస్తూంటే ఎంతో విషాదాశ్చర్యాలు కలిగాయి. ఈ సంఘంయావత్తూ హాస్పెలు ప్రాంతం దాటేందుకు రెండు గంటలుపట్టింది. వీరి రక్షణకై మధ్యమధ్య సాయుధ పోలీసుల లారీలు కూడా ఉన్నాయి. పైన మిలిటరీ వైమానికదళం ఒకటి కాపుకాస్తూఉంది.

రవినది పశ్చిమతీరంలో ఉన్న రక్షణాదళాల్లో ఇవ్వాళ ఉదయం 60 మైళ్ల గోధుమ బైలను రెండువిమానాలు ఢిల్లీనుంచి తెచ్చి జారవిడిచి పడవేశాయి. పాపమక్కడ ఈ రక్షణార్థులు అటూ ఇటూ పోయేందుకు దారిలేక చిక్కుకుపోయారు, నడిచాటడానికి వీల్లేక, బాలాకోజాల బట్టిండిలేక కొన్నివేలమంది ఇక్కడ మలమల మాడిపోతున్నారు.

పదమూడువేల లారీలు

ప్రాక్పశ్చిమ పంజాబులలో పరస్పరం జనాభా మార్పిడికై ఇండియా ప్రభుత్వం 13000 లారీలను సిద్ధంచేసి పంపింది. ఈ పనిలో పాకిస్థాన్ ప్రభుత్వంకూడా సహకరిస్తోంది.

రక్షణ శిబిరాలనుంచి జనాన్ని అటూ ఇటూ చేరవెయ్యడమే కాక అనేకచోట్ల ఇతర ప్రదేశాలతో సంబంధం లేకుండా తెగిపోయిన గ్రామాల్లోనుంచి జనాభాను పోగుచెయ్యవలసి ఉంటుంది. వారికి ఆహార పదార్థాలు సప్లయి చెయ్యాలి. ఆపదల పైబడిన వచ్చిన కాందిశీకులకు చికిత్స చెయ్యడానికై వైద్యులూ నర్సులూ సిద్ధంగా ఉండాలి.

తమంతట తాముగానే స్వీయప్రయాణ సాధనాలపై పోగలిగినవారికి సైనిక సహాయ మిస్తున్నారు. తక్కిన వారిని రైళ్లపై చేరవేస్తున్నారు. ఇంకా మిగిలినవారిలో విమానంపై తీసుకురావడంకోసం పశ్చిమ పంజాబులో వివిధ విమానాశ్రయాలలో ప్రత్యేకంగా ఒక పది విమానాలను ఏర్పాటుచేశారు.

102 మైళ్లు ప్రయాణం చేసి ఉభయ ప్రధానులూ మాంట్‌గామెరీ చేరడున్న తర్వాత అక్కడి మిలిటరీ అధికారులు గత వారంలో దాదాపు 8 లక్షల హిందూ సిక్కులు ఆ జిల్లానుండి వెళ్లిపోయినట్లు పండిట్ నెహ్రూకు తెలియజేశారు. ఇంత పెద్ద జనసమూహం ఒకచోటినుంచి మరొకచోటికి పోవడం చరిత్రలో ఇంకెప్పుడూ జరిగిఉండదు. 60 మైళ్ల పొడుగున లక్షా ఏభైవేల ప్రజలు మూటా ముల్లె మోసుకుని దిక్కులేక స్వగృహాలు విడిచి వస్తూంటే చూడలేక గుండెలు తరుక్కుపోయాయి. 36 గంటల్లో వీరు సులైమంకే బ్రిడ్జిదాటి నడిచి వెళ్లిపోయారట. ఈ జనసంఘం భారత సరిహద్దుల్లో ప్రవేశించడంతోనే అన్నాయ్యా బ్రతికామని పెద్ద నిట్టూర్పు విడిచారట. మరికొందరు ఆజాద్ హిందూస్తాన్ జిందాబాద్ అని పట్టరాని సంతోషంతో నినాదాలు చేశారట. వీరందరూ ఎద్దులూ, తదితర పశువులూ ఉన్నవారు కొంచెమైనా ఇంత పెద్దఎత్తున పొంతనచేయలేదు. ఏ సదుపాయమూ లేని ప్రజలు దాదాపు నలభైవేలమంది మాంట్‌గామెరీ, ఓకారా రక్షణ శిబిరాల్లో ఇంకా పడిఉన్నారు. వీరిని కూడా తీసుకువచ్చేస్తే పశ్చిమ పంజాబ్ హిందూ సిక్కు జనాభాలో దాదాపు 90 వంతులు ఇంతిరాకు చేరిపోయినట్లవుతుంది.

సైనికాధికారులు ఇచ్చిన సమాచారాన్ని బట్టిచూస్తే అనేకచోట్ల నిర్బంధ మతాంతరీకరణాలూ, దుష్కర్మ స్త్రీ మానభంగాలూ, జరిగినట్లు తెలుస్తుంది. ఈ దారుణసంఘటనలు గ్రామాల్లోనే కాక పట్టణాలలో రైళ్లమీదకూడా జరిగాయట. ఈ ప్రదేశాలను మిలిటరీ స్వాధీనం చేసుకున్న తర్వాత చనిపోయినవారిసంఖ్య 200 లోపుగానే ఉన్నది. అంతకుముందు ఆగస్టు 18 నుండి 28 వరకూ చెలరేగిన దౌర్జన్యాల మూలంగా దాదాపు 10 వేలమంది చనిపోయారని కాంగ్రెసు నాయకుల రాయబార వర్గం తెలుపుతోంది.

ఉభయప్రధానుల వెంట! పశ్చిమపంజాబుమంత్రి కరామత్ అలీ గూడా ఇవ్వాళదాదాపు 40 మైళ్లు ప్రయాణం చేశాడు. అప్పుడు పశ్చిమ పంజాబుకు మున్న ముస్లింశరణార్థుల సమాచారం చూచారు అముస్లిములు మధ్యాహ్నభోజనాలకు రోడ్డుమీద కూర్చుని ఉన్నారు. అదేసమయంలో మూడుమైళ్ల పొడుగున్న సిక్కు కాందిశీక సంఘం ఒకటి ఆ రోడ్డుమీదికి వచ్చింది. నిజంగా అది హృదయవిదారక దృశ్యం. పండిట్ నెహ్రూ గుండె క్షోభించిపోయింది. ఆయన వెంటనే కారులోనుంచి దిగి వారిమధ్య చూస్తూ నిలబడిపోయాడు. ఇటువంటి కురిగాత్ర జనానీకాన్ని ఎప్పుడో మధ్యయుగంలో చూడవచ్చును. గాని ఈ రోజుల్లో యుద్ధమూ, గిరమూ లేని రోజుల్లో చూడడం చాలా విషాదాన్ని కలిగించింది. వారిలో కొందరు పండిట్ నెహ్రూ వద్దకు వచ్చి "మీరు దేశవిభజన చెయ్యదలచుకున్నట్లయితే ముందే జనాభా మార్పును ఎందుకు ప్రయత్నించలేదు? మా అందరికీ ఏ దుస్థితివచ్చిందో చూడండి" అని అడిగారు. నెహ్రూ సమాధానం చెప్పలేకపోయారు. ఆయన హృదయం సానుభూతితో స్తంభమైపోయింది. మరికొందరు నెహ్రూను "దారిలో మా కేమైనా ఏర్పాటుచేశారా? మేము సురక్షితంగా స్వతంత్ర హిందూస్థాన్ చేరుకోగలమా?" అని అడిగారు. వీరివెంబడి కూడా సైన్యాలు ఉన్నారు. అదేకాక అంగరక్షకులుగల సిక్కుబందరూ కృపాణధారులై ఉన్నారు. అందుచేత వీరిని ఎదుర్కొనే సాహసం ఎవ్వరికీ ఉండదు.

తర్వాత పర్యటనసంఘం ఓకారావద్ద ఆగింది. ఇక్కడ చిన్న హోషియార్‌పూర్ ముస్లింరక్షణశిబిరంలో ప్రదర్శనమైన దృశ్యాలే ఇక్కడా ప్రదర్శించబడ్డాయి. ఇందులో మొత్తం 25 వేలమంది శరణార్థులున్నారు. మొదట్లో జనసమూహం గోలగంగా చే ప్రవర్తించింది. పండిట్ నెహ్రూ జిందాబాద్ అని నినాదాలు చేసింది. ఆ తర్వాత ఈ జిల్లాలో హిందూ సిక్కుల దుర్మార్గాల కన్నింటికీ డిప్యూటీ కమిషనరూ, పోలీసు ఉద్యోగులూ కారణమని పదేపదే కేకలు వేశారు.

ఆతర్వాత నెహ్రూప్రభృతులు చాలా రక్షణార్థి శిబిరాలను చూశారు. ఒకచోట ముస్లిమేతరులతో చుట్టిన ప్రదేశంలో అక్కడి రక్షణార్థులమధ్య నూచారు. వీరిలో చాలామంది బలవంతంగా ఇస్లాం మతానికి మార్చబడినవారు కూడా ఉన్నారు. ఈ మతాంతరీకరణం అర్థంలేనిదని దీన్ని గుర్తించవలసినదని అందరూ అభిప్రాయపడ్డారు.

మాంట్‌గామెరీకి నెహ్రూప్రభృతులు వెళ్లడంవల్ల మహమ్మదీయేతర శరణార్థులలో చాలాధైర్యం హెచ్చింది. ఇప్పటికి సరిహద్దు సైన్యాలుకూడా అటూ ఇటూ వెళ్తున్నవారిని చక్కగా రక్షించడానికి పూనుకుంటున్నాయి. రెండువారాల ఈ మధ్య దాదాపు 20 లక్షల ప్రజలు అటూ ఇటూ మారిఉంటారు.

రేపు లాహోరు ప్రభుత్వ భవనంలో సంయుక్త సమావేశం ఒకటి జరుగుతుంది. అందులో ఇండియా పాకిస్థాన్ ప్రభుత్వాలు సమష్టిగా అవలంబించవలసిన విధానం సవివరంగా నిర్ణయమౌతుంది. ఆపిమ్మట పండిట్ నెహ్రూ అమృతసర్ జల్లి ఆరాత్రి అక్కడ గడుపుతారు. మరునాడుఉదయం ఆయన షాకార్‌గర్ తహశీలు, పఠాన్‌కోట ప్రాంతాలమీదుగా విమానంలో ప్రయాణంచేస్తారు. అక్కడ జనాభామార్పు ప్రభుత్వ సహాయంతో విరివిగా సాగుతోంది. అక్కడనుంచి ఆయన నూఢిల్లీకి వెళ్తారు. ఆయన కార్యదీక్ష, మానవసేవాతత్పరత్వమూ సివిలు, మిలిటరీ అధికారులను కదిలించి ఇంత గొప్ప క్లిష్టకార్యాన్ని అపారయోగ్యంగా నిర్వహించే వీలుకలిగించాయి.

జాతీయ చిహ్నం

బొంబాయి, సెప్టెంబరు ...: ... స్వాతంత్ర్యం బొంబాయి మేయరు ఎ. పి. సభాపతి అధ్యక్షతన జరిగిన పురప్రముఖుల సభలో భారత స్వాతంత్ర్య సందర్భంలో మహాత్మాగాంధీకి జాతీయ స్మారక చిహ్నం బొంబాయిలో నెలకొల్పాలని నిశ్చయమయింది.

స్మారక చిహ్న స్థాపన ప్రయత్నం నడుపుటకు చేసేనిమిత్తం వివిధ వర్గాల ప్రతినిధులతో మొత్తం 450 మందికంటె ఎక్కువ సభ్యులుగల ఒక సంఘంకూడా ఈ సభలో నియమితమైంది.

ఐక్యరాజ్యసమితి తీర్మానాన్ని దక్షిణాఫ్రికా ప్రభుత్వం గౌరవింపలేదని భారతప్రభుత్వ ఫిర్యాదు

లేక్‌సక్సెస్, సెప్టెంబర్ 3: దక్షిణాఫ్రికాలో నివసిస్తున్న ఇండియన్ల విషయమై దక్షిణాఫ్రికా ప్రభుత్వపువైఖరిని గురించి ఐక్యరాజ్యసమితి చేసిన తీర్మానాన్ని ఆ ప్రభుత్వం తోసిపుచ్చినదని, ఆరోపించుచు భారతప్రభుత్వం 18 పేజీల నివేదిక ఐక్యరాజ్య సమితికి సమర్పించినది. తీర్మానం వెంటనే ఆచరణలో పెట్ట బడేట్లు తగినచర్యతీసుకుని, తన పత్రాల గౌరవాన్ని నిలబెట్టుకో వలసిన దని భారతప్రభుత్వం సమితిని హెచ్చరించింది.

ఇండియా ఆరోపణలు

తన నివేదికలో ఇండియా ఈ కింది నాలుగు విషయాలను ప్రధానంగా ఆరోపించింది:

ఐక్యరాజ్యసమితి తీర్మానానికి ప్రథమ ఫలితంగా దక్షిణాఫ్రికాలో ఆసియా జాతులపట్ల విద్వేషం ప్రబలిపోయి. ఇండియన్లను బహిష్కరించటం ప్రారంభమయింది. దీనికి యూనియన్ పార్లమెంటులోని రెండు పక్షాలకు చెందిన సభ్యులు బాహాటంగా సహాయంచేశారు.

మునిసిపల్ సభ్యులను ఎన్నుకునే ఓటును ఇండియన్లకు ఇవ్వటానికి చేసిన ప్రతిపాదనలన్నీ యూరపియన్లచేత ఓడింపబడ్డవి.

సమితి తీర్మానాన్ని ప్రాతిపదికగా తీసుకుని ఇండియాతో ప్రతిపాదనలు జరపటానికి దక్షిణాఫ్రికా నిరాకరించింది.

జనరల్ స్మట్స్‌తో సహా దక్షిణాఫ్రికా ప్రభుత్వోద్యోగులంతా సమితి పక్షపాతంతో వ్యవహరిస్తున్నదనీ, దాని తీర్పు సక్రమమైనది కాదనీ ఎంచి, సమితి సభ్యులను నిందిస్తూ అసలు సమితినే హేళనచేశారు.

ఈ విషయంలో ఇండియా తిరిగీ అత్యధికంగా వాదించి తగిన మెజారిటీ ఆమోదాన్ని సంపాదించటంలో పందేహానికి తావులేదని ఇక్కడి అభిజ్ఞవర్గాల వారు అనుకొంటున్నారు. కాని క్రిందటి తడవకన్నా ఇప్పుడు ఇంకా గట్టిచర్యను సమితితీసుకో కలదా అనేదే అనుమానాస్పదంగా ఉన్నది.

సమితి స్వయంగా ఏ మైనా చర్యను తీసుకోవాలంటే, ముందు ఈ వివాదంవల్ల ప్రపంచశాంతికి భంగం కలుగుతుందని నిర్ధారణ కావాలి. అదీ కాకుండా ఈ జాతి నిషేధ చట్టాలన్నీ దక్షిణాఫ్రికా యొక్క ఆంతరంగిక సమస్య అని దక్షిణాఫ్రికా ప్రభుత్వం వాదిస్తున్నది. ఐక్యరాజ్య సమితి నిబంధనల ననుసరించి సభ్యదేశాల ఆంతరంగిక వ్యవహారాల్లో జోక్యం కలిగించుకొనేందుకు దానికి అధికారం లేదు. ఈ జాతి విభేద సమస్యలు అన్ని దేశాల్లోనూ ఉన్నవనీ, అటువంటప్పుడు ఒక్క దక్షిణాఫ్రికా మీదనే శిక్షణ చర్య తీసుకోటం భావ్యం కాదనీ కూడా దక్షిణాఫ్రికా వాదిస్తున్నది.

గజెటెడుఉద్యోగులకు సెలవు

గజెటెడు ఉద్యోగులెవ్వరును డిశంబరు ఆఖరువరకు సెలవు తీసుకోరాదనియు, అత్యవసరమయిన పనులకయితే ప్రధానికి తెలిపి సెలవు తీసుకోవాలని మదరాసు ప్రభుత్వంవారు ఉత్తరవు చేసిరి. పని చురుకుగా జరుగుటకై యిట్లు ఉత్తరవు చేసినట్లు తెలియుచున్నది.

"త్వరలోనే హైదరాబాద్ సంస్థానం భారతయూనియన్‌లో చేరుతుంది"

సంస్థానప్రజామండలి అధ్యక్షుడు డాక్టరు పట్టాభిగారి విశ్వాసం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3: "త్వరలోనే హైదరాబాద్ సంస్థానం భారతయూనియన్‌లో చేరగలదనినానమ్మకం. మొదట్లో భోపాల్ ఇండోర్ సంస్థానాలు చేసినట్లే కాలయాపనచేస్తున్నది. భారత యూనియన్‌లో చేరడానికి భోపాల్ 10 రోజుల వ్యవధి తీసుకున్నది. మహా అయితే అంతకు ఆరురెట్లు అంటె 60 రోజుల వ్యవధి హైదరాబాద్ తీసుకోవచ్చు. ఇంతకూ, ఆగస్టు 15 వ తేదీన రాజ్యాంగ పరిషత్సమావేశంలో లార్డు మౌంటుబాటెన్ అన్నట్లు, హైదరాబాద్ భారతయూనియన్‌లో ఎప్పుడుచేరేది సునిశితమైన రాయబారాలమీద తేలవలసిన విషయం" అని అఖిలభారత సంస్థానప్రజామండలి అధ్యక్షుడు డా॥ భోగరాజు పట్టాభిసీతారామయ్యగారు తాము వెలువర్చిన పత్రికాప్రకటనలో తెలియజేశారు.

షేర్‌పూరాలోని పైశాచిక కృత్యాలు ఉభయ పంజాబులలోని హృదయవిదారక దృశ్యాలు వీటిమాట అటుంచి, ఆగస్టు 15 వ తేదీతో భారతదేశం భూతలస్వర్గంగా మారిపోతుందని అనుకొన్నవారు చాలా పొరపడ్డారనే చెప్పవలసి ఉంటుంది; మిగతావాటి విషయం అటుంచి ప్రస్తుతం సంస్థానాల విషయం ముచ్చటిస్తాను.

ఆగస్టు 15 వ తేదీనాటినుంచి ఇండోర్, భూపాల్ సంస్థానాల సమస్య జటిలంగా ఉంటూవచ్చింది. భారత యూనియన్‌లో మొదట ఇండోర్ చేరింది, ఆపిమ్మట ఇండోర్ అడుగు జాడల్లో భోపాల్ నడిచింది. యూనియన్‌లో ప్రవేశాన్ని నిరోధిస్తున్నట్లు పైకి కనపడాలని యత్నించాయి. రెండూ కొంత వ్యవధిని సాధించగలిగాయి. యదార్థానికి ఆగస్టు 14 వ తేదీన ఇండోర్, 15 వ తేదీన భోపాల్ సంస్థానాలు ప్రవేశ నిబంధనావళి పత్రంపై సంతకాలు పెట్టి నప్పటికీ, యూనియన్‌లో తాము ప్రవేశించినట్లు ఆగస్టు 25 వ తేదీదాకా ప్రకటించవద్దని యూనియన్ ప్రభుత్వాన్ని అర్థించాయి. తన సంస్థాన ప్రభుత్వంలోని ముస్లిం యూరోపియన్ మంత్రుల రాజీనామా, యూనియన్‌లో తన ప్రవేశం ఒకేసారి ప్రకటిత మయ్యేందుకు గాను ఇండోర్ కొంత వ్యవధి కోరింది. ఉభయ సంస్థానాలు (ఇండోర్ భోపాల్ లు) యింకా తాత్కాలిక ప్రభుత్వాల నేర్పరచి, రాజ్యాంగ నిర్వచన సంఘాలను నెలకొల్ప వలసివుంది. అయితే యిందుకు ఇండోర్ అంగీకరించింది. భోపాల్ యింకా తన అంగీకారాన్ని తెలుపుతూ ప్రకటన చేయవలసి ఉంది.

మంచిమార్గ మేదో తెలిసినప్పటికీ, చెడుమార్గాన్నే భోపాల్ అవలంబిస్తాడని ప్రతీతి. విజ్ఞుడైన భోపాల్ నవాబ్, యిక మీదట మంచిమార్గాన్నే అవలంబించి మంచినే చేస్తాడని హృదయపూర్వకంగా ఆశిద్దాం.

హైద్రాబాద్ సంస్థానం

భారత యూనియనులో తన సంస్థాన ప్రవేశాన్ని వెల్లడిస్తూ భోపాల్ చేసిన ప్రకటనలో ఒక గమనార్హమైన అంశమున్నది. "పెద్దదైనా సరే, చిన్నదైనా సరే, యే సంస్థానము, యూనియనులో చేరకుండా స్వతంత్రంగా మనలేదు" అని భోపాల్ తన ప్రకటనలో ఉదహరించిన విషయం హైద్రాబాదు సంస్థానాన్ని ఉద్దేశించి చెప్పిందే. భారత యూనియనులో హైద్రాబాదు చేరకుండదనేనా ఆశ భోపాల్ ప్రకటనతో బాగా గృవపడింది. యూనియనులో చేరడానికి భోపాల్‌కు 10 రోజుల వ్యవధి కావలసివచ్చింది. ఇంతకు ఆరురెట్లుఅంటే 60 రోజులు హైద్రాబాద్ పుచ్చుకో వచ్చు. సర్ వాల్టర్ మాంక్టన్, నవాబ్ ఆలీయార్‌జంగు గారలు రాజీనామా నిచ్చినట్లు స్పష్టంగా తేలింది. ఈ రాజీనామాలను మనం అంత తేలికగా త్రోసిపుచ్చ కూడదు. ఆగస్టు 15 వ తేదీన రాజ్యాంగ పరిషత్సమావేశంలో లార్డు మౌంటుబాటెన్ చెప్పినట్లు, భారతయూనియన్‌లో హైద్రాబాద్ ఎప్పుడు చేరుతుంది అనే విషయం, అతిసున్నితమైన రాయబారాల మీదే ఆధారపడిఉంటుంది. త్వరలోనే హైద్రాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో ప్రవేశిస్తుందని నేను నిశ్చయంగా అభిప్రాయపడుతున్నాను. యూనియన్‌లో హైద్రాబాద్ ప్రవేశించగానే, సంస్థానంలో రాజ్యాంగ సంస్కరణలను సాధించవలసిన క్రొత్త సమస్యను సంస్థాన కాంగ్రెసు ఎదుర్కొనవలసివస్తుంది. పగలు నడవగానే రాత్రి యే విధంగా వస్తుందో, అదేవిధంగా, యూనియన్‌లో సంస్థానం ప్రవేశించగానే, సంస్థానంలో బాధ్యతాయుత ప్రభుత్వస్థాపన గూడా జరుగుతుంది.

స్వామీ రామానంద తీర్థ, ఆయన సహచరుల నాయకత్వంక్రింద, హైద్రాబాద్ సంస్థాన కాంగ్రెసు, వీరోచితంగా సాగిస్తున్న అహింసా సమరము త్వరలోనే ఫలప్రదమై బాధ్యతాయుత ప్రభుత్వ మేర్పడగలదని ఆశిస్తున్నాను. తమ సమరంలో ద్వితీయ ఘట్టాన్ని ప్రారంభించి బాధ్యతాయుత ప్రభుత్వ సాధనకోసం గట్టిపోరాటం సాగించవలసిన అవసరం కలగదని విశ్వసిస్తున్నాను. అనవసరంగా, హైద్రాబాద్ ప్రజలు దుర్భర బాధల ననుభవిస్తున్నారు. మహాఘనతవహించిననిజాంప్రభువర్యులు యిలాంటి యమ యాతనలకు తన ప్రజలు లోనుగాకుండా నివారించగలరు.

తిరువాన్కూర్

భారత యూనియన్‌లో తిరువాన్కూరు చేరుతుందనే విషయం జూన్ 28 వ తేదీనాడే స్పష్టపడిపోయింది. అంతా సవ్యంగా ఉంటే, సవ్యంగానే ముగిసిపోతుంది. తిరువాన్కూర్ కాంగ్రెసు, ఎంత సాహసమైనదో, అంత అప్రమత్తత గలది. ఇక బాధ్యతాయుత ప్రభుత్వసాధనకు రాయబారాలు సాగించగల అవకాశం యిప్పుడు తిరువాన్కూర్ కాంగ్రెసుకు లభించింది. ఇన్నాళ్లుగా బాధ్యతాయుత ప్రభుత్వస్థాపనే, సంస్థాన కాంగ్రెసు యేకైకలక్ష్యం. తిరువాంకూరు సంస్థానకాంగ్రెసు సాహసము, సమైక్యత, కార్యదక్షత, కృతనిశ్చయం, వీటిద్వారా, యీ లక్ష్యం ఆచిరకాలంలోనే సాధింపబడగలవనడంలో అవంతైనా సందేహం లేదు.

మైసూర్

బాధ్యతాయుత ప్రభుత్వస్థాపన జటునే జరగాలని, (అలప్యం దుష్పలం విమ?)'అని మైసూర్ కాంగ్రెసు అంటున్నది. ఇది చాలా పురాతనసామెతే అయినప్పటికీ, విక్టోరియా కాలపు రాజకీయాలకు ప్రాతినిధ్యం వహించే రామస్వామి మొదలియార్ గారు ఈ సామెతను పరిపూర్ణంగా గ్రహించలేక పోయారు. ఆయన ఏర్పాటు చేసిన సమాలోచనల సంఘం, 1940 లో లార్డు లిన్‌లిత్‌గో ఏర్పాటుచేసిన రౌండ్ టేబిల్ సమావేశంలాంటిది. ప్రభుత్వానికి ప్రజలకు మధ్యవిభేదంతె యొక్క సమాధానం కుదర్చడమే ప్రభుత్వవిధానం. వెం చలియార్ గారు చెప్పిన సూక్తిమాస్తే మనం 1929 సం॥ లార్డు ఇర్విన్ కాలంనాటి చరిత్రను పరిశీలించవలసివుంది.

"సమావేశం ఎదుటపెట్టబడే ప్రభుత్వ ప్రతిపాదనలపట్ల, వివిధ భారత ప్రజావర్గాలమధ్య వీలైనంత ఎక్కువ సమ్మతం చేకూర్చడమే లండన్ సమావేశ ముఖ్యోద్దేశ్యం" అని లార్డు ఇర్విన్ ఆనాడు అన్నాడు.

ప్రాచీన ప్రపంచానికిచెంది బూజుపట్టిన యీ రాజకీయ వ్యవస్థల అవధియేనాడో గతించిపోయింది. ఆగస్టు 15 నాడు జరిగినచరిత్రాత్మకసంఘటన అనంతరంగూడా యీ 1947 సంవత్సరంలో బూజుపట్టిన రాజకీయవ్యవస్థల ననుసరించడం, కాలానికి ఎదురీదడంగాక వేరేమీగాదు. పాత వ్యవస్థలంతరించిపోయి, వాటి స్థానే క్రొత్త వ్యవస్థలు వచ్చాయి. రాజకీయ వైతన్యంలో గాని, పరిపాలనాధురీణతలో గాని బొంబాయి, మద్రాసురాష్ట్రాల ప్రజలకు మైసూరుప్రజలు యే మాత్రము తీసిపోరు. దాదాపు 50 సంవత్సరాలపాటు మైసూరు సంస్థానంపై బ్రిటిషువారు పరిపాలన జరిపారు. 1881 లో స్వదేశ సంస్థానమైంది. అనాటినుండి నేటివరకు బ్రిటిషు ఇండియన్ రాజకీయవేత్తలే మైసూరును పాలిస్తున్నారు. ఆధునిక ప్రభుత్వ సిద్ధాంతాలపైనే పరిపాలనా వ్యవహారాలు సాగాయి. రామస్వామి మొదలియార్ ఈ రాజకీయవేత్తలలో కనపడరు. మైసూరుకు బాధ్యతాయుత ప్రభుత్వము, ప్రస్తుతం తగునా, తగదా అనేవిషయాన్ని సూక్ష్మంగా పరిశీలించి మైసూరు రాజకీయాలలో రోగచిహ్నలేమైనా ఉన్నాయేమో పరీక్షించాలని, యెవరూ, ఆయన ఎంత పెద్దవాడైనా విజ్ఞుడైనా అనకూడదు.

మైసూరు రాజకీయాలలో అలాంటి లక్షణాలేమీ లేవు. బాధ్యతాయుత ప్రభుత్వం వెంటనే నెలకొల్పబడాలి.

తిరువాంకూరు భవిష్యద్రాజ్యాంగవిధానము

త్వరలో అధికార ప్రకటన జరగవచ్చును

త్రివేండ్రం, సెప్టెంబరు 5: తిరువాంకూరు ప్రభుత్వంతో కాంగ్రెసువారు రాజ్యాంగ విధాన విషయంలో సంప్రదింపులు సాగిస్తున్నారని ఒకానొక కాంగ్రెసునాయకుడు చేసిన ప్రకటనముకన్నా వివరములు యింకా వెల్లడికాలేదు. ఇప్పటికి పదిరోజులనుంచి తిరువాంకూరు కాంగ్రెసు వర్కింగు కమిటీవారి సమావేశం జరుగుతూ ఉంది. ఈరోజు ఉదయము న్నా వర్కింగ్ కమిటీవారు సమావేశము అయి అంత్యనిర్ణయం చేయడానికి రేపు సాయంత్రం తిరిగి సమావేశం కావడానికి వాయిదా వేసినారు. ఇంకా కొన్నిరోజులు యీ సమావేశాలు జరుగుతవని ఇప్పుడు తెలుస్తూ ఉంది. భవిష్యద్రాజ్యాంగ విధానాన్ని గురించి అధికారప్రకటనము త్వరలోనే వెలువడవచ్చునని తెలుస్తూ ఉంది.

జునాగడ్ సంస్థాన జాగీర్దార్ల కోర్కె

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3: జునాగడ్ సంస్థానం తాలూకు అనేకమంది జాగీర్దార్లు ఇండియన్ యూనియన్‌లో చేర తలచుకొన్నట్లున్నూ, అందుకు ఇండియా ప్రభుత్వంవారు వారి స్వాతంత్ర్యాన్ని అంగీకరించవలసిందని ఇండియా ప్రభుత్వంవారి సంస్థానాలవారికి వ్రాసుకొన్నారని తెలుస్తూంది. పందల సంవత్సరాలనుంచీ యీ జాగీర్దార్లు తమ స్వాతంత్ర్యాన్ని గురించి చెప్పుకొంటున్నారనీ, అందువల్ల వీరి విషయము యోచించవలెననీ సంస్థానాల మంత్రివర్గంవారు ఆలోచిస్తున్నారు.

'అమెరికా తన బంగారపు నిలవలను వివిధ దేశములకు పంచవలెను'

బ్రిటిష్ కార్మికసంఘసభలో బెవిన్ ప్రకటన

లాంక్‌షైర్, సెప్టెంబరు 3: యుద్ధములో నాశనము చేయబడి, నష్టపడిన దేశముల కన్నింటికీ, అమెరికా తన బంగారపు నిలువలను పంచియిచ్చి, ఆయా దేశముల కొనుగోలు శక్తిని వృద్ధిపరచవలెనని విదేశాంగశాఖ మంత్రి బెవిన్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ సమావేశములో మాట్లాడుచూ సూచించెను.

"నాప్సుకోటలో దాచివుంచిన బంగారపు నిలువలను పంచకపోవటంవలన అమెరికాయే నష్టపడుచున్నది; ఆ దేశములో వస్తువులు అధికం చేయబడుచున్నది" ప్రపంచంలో ఈ నాడు ఇంకొక బంగారపు గని దొరకినచో మంచిదే కాని యిప్పటికే త్రవ్వబడియున్న బంగారమును, నాశనము చేయబడిన దేశముల పునరుద్ధరణకు వెంటనే వినియోగింపబడవలెను" బెవిన్ అన్నాడు.

అమెరికావద్ద ప్రస్తుతం 540 కోట్ల పౌనుల (2100 కోట్ల డాలర్ల) బంగారపు నిలువ నాప్సుకోటలో దాచబడివున్నది. ఆగస్టునెల మొదటివారంలోనే విదేశములు అమెరికాలో వస్తువులు కొనుటకు 1 కోటి 63 లక్షల పౌనుల బంగారమును అమెరికాకు అమ్మినవి.

బెవిన్ సూచనను ప్రపంచములోని పత్రికలన్నీ చాలప్రముఖముగా ప్రకటించినవి.

శాసనసభలలో ద్వంద్వసభ్యత్వం

చెన్నపురి, సెప్టెంబర్ 4: ఇండియా చట్టం 1935, ప్రకారం ఒకవ్యక్తి రాష్ట్రసభలోను, కేంద్రసభలోను సభ్యుడుగా ఉండుటకు వీలులేదు. ఏదో ఒకసభలోనే సభ్యుడుగా ఉండవచ్చును. కాని ప్రస్తుతం రాజ్యాంగ పరిషత్తు నిర్ణయానుసారం రెంటిలోను సభ్యత్వం కలిగిఉండవచ్చును. రాజ్యాంగ నిర్మాణము జరుగుచున్న సమయంలో ఇట్టిది కొంతవరకు అవసర మగునను తలంపుతో మాత్రమే ఇట్టి విధానము అమలునందుంచబడినది. కాని రాజ్యాంగ పరిషత్తు కార్యక్రమము ముగిసినవెంటనే విరిగిపూర్వపు విధానమునే అమలుపరచెదరనిరూఢిగా తెలియుచున్నది

గాంధిజీ స్థితి

(1-వ పేజీ తరువాయి)

ఘటూవచ్చినదగ్గరినుంచీ మహాత్మజీ దర్శనంకోసం గుమిగూడే వేలకొలది జనసమూహాన్ని ఇప్పుడు చేరనివ్వడంలేదు. పనిలేకుండా ఎవ్వరినీ లోనికి రానివ్వడం లేదు. ఆయన బసను సంరక్షించే బాధ్యత వహించిన విద్యార్థులు గేట్లవద్ద నిలబడి ఎండనక వానవక కావలా కాస్తున్నారు. బసవద్ద గుమిగూడవద్దని ప్రజలకు విన్నవించిన పిదపనంతవరకు పంపివేస్తున్నారు. ఎప్పటికప్పుడు డిన్షా మెహతాగారు వెల్లడించే ఆరోగ్య ప్రకటనలు, చదివి వినిపించి ప్రజల ఆతుర్దాను తీరుస్తున్నారు.

ప్రశాంత వాతావరణం

ఇప్పుడు మహాత్మజీ ఉంటున్న గృహం ఒక ముసల్మాను వర్తకునిది. అఘంటివారు వెనకటి కల్లోలాలలో ఊరువిడిచి వెళ్లిపోయారు. ఆ ఇంట్లో మహాత్మజీ ఒక మూల చిన్నగదిలో ఉంటున్నారు. ఈ గదికి ఎదురుగా అల్లంతదూరంలో ఒక చెరువుకట్ట ఉన్నది. దానిమీద కొబ్బరి ఆకు కప్పిన కుటీరాలు వరసగా ఉన్నాయి. ఈ ఇంటి చుట్టూకూడా చెట్టూచేమా దిట్టముగా ఉన్నాయి. అందుచేత ఈప్రదేశం రమ్యమైన గ్రామ వాతావరణంలో ఉన్నట్లున్నది. మహాత్మజీ గదివద్ద ఎంతో ప్రశాంతంగా ఉంటున్నది. నిరశన వ్రతానికి ముందురోజుల్లో ఇక్కడ ఎంతో కలకలం ఉండేది. ఇప్పటి ప్రశాంతతకూ దానికీ ఏమీసంబంధంలేదు. అయినా సెప్టెంబరు 1 వ తేదీ రాత్రి జరిగిన విషాదసంఘటన తాలూకు చిహ్నాలు ఇంకా ఈ ఇంటి పెద్దగోడల్లో కనిపిస్తూనే ఉన్నాయి.

మహాత్మాజీ శ్రద్ధ

మహాత్మాగాంధీ గదిలో సాధారణంగా చాలా నిశ్శబ్దంగా ఉంటున్నది. అక్కడ ఎవరు మాట్లాడవలసి వచ్చినా గుసగుసలతో నే కాలక్షేపం చేస్తున్నారు. కాని అప్పుడప్పుడు రోడ్డుమీద విద్యార్థి సంఘాలు చేసే 'హిందూ ముస్లిం ఏక్‌హో,' 'గాంధీజీని కాపాడండి' అనే నినాదాలు వినిపిస్తూ ఉంటాయి. అల్లాంటి శాంతి సంఘాల ప్రచారధ్వనులు వినిపించినప్పుడల్లా వాటి నిజస్థితి తెలుసుకునేందుకు గాంధిజీ మనూగాంధీనో ఆభాగాంధీనో పంపుతూ ఉంటారు.

ఆయన అల్లా మంచంమీద పండుకొని ఉన్నా, పట్టణంలో ఏ నిమిషానికి ఎల్లా ఉన్నదీ తెలుసుకోవడంలో చాలా శ్రద్ధ వహిస్తున్నారు. కలకత్తా పోలీసులు మహాత్మజీ బసలోనే నిస్తంత్రీవార్తా గ్రాహక కేంద్రం ఒకటి నిర్మించారు. తమ్మూలంగా ఎక్కడెక్కడి సంఘటనలూ ఎప్పటికప్పుడు తెలుస్తూ ఉంటాయి. ఈ వార్తలన్నీ ముందు డా॥ డిన్షా మెహతాకు తెలుపుతారు. ఆయన మెల్లగా సమయం మాచి మహాత్మజీకి నివేదిస్తూ ఉంటారు. కొన్ని కొన్ని ప్రత్యేక సంఘటనలను గూర్చి విన్నప్పుడు వాటిని చక్కబరిచేందుకు మహాత్మజీ తమ అనుచరులను గూడా పంపుతున్నారు.

వైద్యవిద్యార్థుల నిశ్చయం

ఇవ్వాళ అఖిల బెంగాలు వైద్యవిద్యార్థి సంఘసభ్యులు కొందరువచ్చి మహాత్మజీబసలో డా॥ డిన్షా మెహతాను కలుసుకున్నారు. బెంగాలు వైద్య విద్యార్థులందరూ సెప్టెంబరు 5 తేదీ శుక్రవారం 24 గంటలు ఉపవాసం చెయ్యాలని నిశ్చయించుకున్నట్లు తెలియజేశారు.

కలకత్తాలో సత్వర శాంతిస్థాపనకై తామంతా మిక్కిలి ఆతురతపడి ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నట్లుకూడా వారు తెలియజేశారు.

చాలామంది నాయకులు ఆదుర్దాతో గాంధిజీ దర్శనం చేస్తున్నారు. ఇవ్వాళ సాయంత్రం 7-55 గం॥ డా॥ పి. సి. ఘోష్, ఆచార్య కృపలానీ, డా॥ రామమనోహర్ లోహియాగార్లు వచ్చి దర్శించారు.

అంతకుముందే వచ్చినరాజాజీతో గాంధిజీ మాట్లాడుతున్నారు. గాంధిజీ బసలో ఇవ్వాళ ఆయన దాదాపు ఒకగంటసేపు ఉన్నారు. గవర్నరురాజాజీ కలకత్తాపర్యటనలో తాము చూచిన వివరాల నన్నింటినీ మహాత్మజీకి విన్నవించారు. తమ పర్యటనలో రాజాజీ కొన్నిచోట్ల కారులోనుంచి దిగి స్థానికనాయకులతో సంప్రదించారనిగూడా తెలుస్తున్నది.

కృపలానీప్రభృతులు గాంధిజీతో అరగంట పైగా ఉన్నారు.

నేతాజీ సుభాష్‌చంద్రబోస్ సోదరుడు డా॥ సునీల్‌బోస్, డా॥ సారిన్‌ఘోష్ గార్లుకూడా ఇవ్వాళ ఉదయం గాంధిజీని దర్శించారు. వారిరువురూ గాంధిజీ ఆరోగ్యాన్నిగూర్చి డా॥ డిన్షా మెహతాగారితో చర్చించారు. మహాత్మజీ ఆరోగ్యంవిషయంలో డా॥ బోస్‌గారూ ప్రతిరోజూ వచ్చి శ్రద్ధ వహిస్తారని తెలుస్తున్నది.

గాంధిజీ స్వీయవైద్యుడు ఇవ్వాళ సాయంకాలం 4-15 గంటలకు మహాత్ముని ఆరోగ్యాన్నిగూర్చి ఈ క్రింది ప్రకటన చేశారు:

ఇంతకుముందు వెల్లడించిన ప్రకటన తర్వాత ఉదయం మహాత్మాగాంధీని తిరిగి పరీక్షించాము. ఇటీవరకూ అమ్లప్రకోపాది దుర్లక్షణా లేవీ కనిపించనంలేదు. కాని మూత్రంలో స్వల్పంగా శ్వేతకల్కం కనిపించింది. రక్తపుపోటు ప్రచాలనం 95-154 ఉన్నది. నాడి నిమిషానికి 62 మాట్లు కొట్టుకుంటోంది. సాధారణదైహిక స్థితి నిన్నటికంటే స్పష్టంగా బలహీనమైంది

పై వివరాలనుబట్టి చూస్తే మిక్కిలి త్వరలోనే బహుశా రేపటికి అమ్లప్రకోపాది లక్షణాలు కనిపిస్తాయని తోస్తుంది. అదే కనిపిస్తే దీనాసిర్వహణం చాలా కష్టమవుతుంది. వెనకటి అనుభవాన్ని బట్టి అతర్వాత కోలుకోవడం మరీకష్టమవుతుంది,

కలకత్తాలో శాంతి

(1 వ పేజీ తరువాయి)

ఇప్పుడు వచ్చిన కొట్లాట కేవలము రౌడీల వ్యవహారము అనీ, ఈ సంక్షోభము రాజకీయము కాని, వర్గ వైషమ్య విషయం కానీ కాదని కలకత్తా వార్తాపత్రికా ప్రముఖులు యీ రోజున ఒక ప్రకటనము చేసినారు. మానవసౌజన్యము కోసమున్నూ, గాంధీ మహాత్ముడి ప్రాణాలు కాపాడేటందుకోసమున్నూ కలకత్తా నగరములో ఉన్న రౌడీలు చెలరేగకుండా యావన్మంది పాటుపడవలెనని ఆవార్తా పత్రికల వారి ప్రకటనలో ఉంది. కలకత్తా వివిధ వర్గాల ప్రతినిధుల సమావేశము జరిగింది. ఆ సమావేశానికి అన్ని రాజకీయపార్టీల నాయకులున్నూ హాజరు అయినారు. కాంగ్రెసు అధ్యక్షుడు ఆచార్య కృపలాని అధ్యక్షత వహించినాడు. అరాజకాన్ని సాగకుండా చేయడంలో ప్రభుత్వము వారికి అన్ని పార్టీలవారున్నూ తోడ్పడ తామని ఆ సమావేశములో ఆశ్వాసించినారు.

ఈ రోజు అంతా కలకత్తా పరిస్థితులు చక్కగా ఉండేట్లు ప్రభుత్వమువారు పాటుపడినారు. కొద్ది సంఘటనలు సంభవించినవి.

పోలీసులు, మిలటరీవారు బందోబస్తు కార్యములో నిమగ్నులై ఉన్నారు. అరాజక పు పనులు చేసినవారిని 66 మందిని ఈ రోజున అరెస్టుచేయడము అయింది. ఆమ్హరెస్టు వీధిలో ఒక సాయుధ పోలీసు భటుడు తుపాకీతోనూ 7 గుండ్లు కాల్చు దానికి వీలైన మందుగుండు సామగ్రితోనూ ఉన్న ఒకణ్ణి అరెస్టుచేసినారు. దోపిడీలు కొట్లాటలు జరుగుతూ ఉండగా పోలీసువారు మిలటరీ వారు యీ రోజున 6 సందర్భాలలో తుపాకులు ప్రేల్చినారు. మచీబజారు సంబంధించిన కొన్ని ప్రదేశాలలో ఈరోజు సాయంత్రము 6 గం లగాయతూ ఉ. 5 గం. వరకున్నూ కర్ఫ్యూ ఆజ్ఞను అమలు పరిచినారు. ఇదివరకూ కర్ఫ్యూ ఆజ్ఞను అమలుపరచిన ఆయా ప్రదేశాలలో సాయంత్రం 6 గం లగాయతూ ఉదయము 5 గం వరకున్నూ కర్ఫ్యూ ఇంకొక వారము రోజులవరకున్నూ అనగా సెప్టెంబరు 11 తే వరకున్నూ అమలులో ఉంటుందని ఉత్తర్వులు చేసినారు.

తల్లా, షాబజారు ప్రాంతాలలో నే దోపిడీ ప్రయత్నాలు సాగినవి. దోపిడీలు జరగకుండా చేయుటానికి అనేకసార్లు పోలీసువారు తుపాకులు కాల్చవలసివచ్చింది. అక్కడక్కడ కొన్ని అనేక మందిని అరెస్టుచేసినారు.

తల్లా, మచీపర ప్రాంతాలలో కొట్లాటలు రాళ్లురువ్వడము సాగించినారు. తల్లప్రాంతములో దుండగులు తుపాకులు కాల్చడము మొదలుపెట్టినారు. మిలటరీ అందుకు తుపాకులు ప్రేల్చినట్లుగాని గాయపరచినారు. మచీపరలో ఒకకొట్లాటను నిరోధించడానికి పోలీసువారు ఆరురౌండ్లు తుపాకులు కాల్చినారు. తల్లప్రాంతములో రాళ్లురువ్వుకొంటున్న అల్లరిమూకను చెదరగొట్టడానికి ఆప్రాంతములో గస్తీ డ్యూటీలో ఉన్న పోలీసు డిప్యూటీ కమీషనరు ఒకఫైర్యాయము తుపాకీ ప్రేల్చినాడు.

మచీపరలో పోలీసులు చచ్చిపడి ఉన్న శవాన్ని ఒకదానిని పట్టుకొన్నారు. తల్లలో ఇండ్లు తగులబెట్టిన కేసులు రెండు జరిగినవి. పార్క వీధి ప్రాంతాలలో బాటసారిని కొట్టిచంపినందుకు పదిహేను మందిని అరెస్టుచేసినారు. ఆ ప్రాంతములోనే ఇంకొక కొట్లాటకూడా జరిగింది. తల్లలలో ఒకడిని కొట్టినారు.

శాంతిస్థాపకుల ఊరేగింపును రెండుసార్లు దుండగులు అడ్డగించినారు. బౌబజారులో ఊరేగింపుమీద రాళ్లురువ్వినారు. బాంబులు విసరినారు. అందువల్ల ఊరేగింపులో కొంతమందికి గాయాలు అయినవి. అంతకు పూర్వము పార్క వీధిలో ఒక ఊరేగింపును అడ్డగించినారు, అప్పుడు ఆ ఊరేగింపులో ఒకరికి గాయాలు అయినవి.


శాంతిస్థాపకుల ఊరేగింపులవారు ముందుగా పోలీసు అనుమతి పొంది ఊరేగింపులను సాగించవలెననీ అట్లా అనుమతి పొందకుండా ఊరేగింపులు సాగించేట్లయితే అక్రమసంఘాలుగా పరిగణింపవలసి వస్తుందనీ పోలీసుకమీషనరు ఉత్తరువులు చేసినాడు. కర్ఫ్యూసమయాలలో కాకుండా యితర సమయాలలో మోటారు లారీలలో శాంతి స్థాపకులు ఊరేగింపులు సాగించడానికి ఏ అభ్యంతరమున్నూ ఉండదు.

సాయంత్రము 7 గంటలతో అంత్యమయిన ఈరోజు పన్నెండుగంటల పగటివేళ జరిగిన సంఘటనలవల్ల అయిదుగురు చనిపోయినట్లున్నూ 19 మంది గాయపడ్డట్లున్నూ పోలీసు కార్యస్థానమువారి వల్ల తెలుస్తున్నది.

ముగ్గురే మరణించినట్లున్నూ అరవై ఆరుగురు గాయపడినట్లున్నూ ఆస్పత్రుల వల్ల తెలుస్తున్నది. అయితే సోమ,మంగళ వారాలలో ప్రమాదము సంభవించినవారి కేసులు యీరోజున ఆస్పత్రులలో నమోదుఅయినందువల్ల ఈ అంకెల తేడావచ్చి నట్లు తెలుస్తున్నది.

హవురాపట్టణము ఈరోజుఅంతా ప్రశాంతముగా ఉంది.





మునిసిపల్ ఎన్నికలు

కాంగ్రెస్ అభ్యర్థులతో కాంగ్రెస్‌వారి పోటీ

బెజవాడలో పోటీ లేకుండా ముగ్గురు కాంగ్రెస్ అభ్యర్థుల ఎన్నిక

[స్వకీయవిలేఖరి]

బెజవాడ, సెప్టెంబరు 3: స్థానిక మునిసిపలు యెన్నికల సందర్భంలో ఉన్న 35 స్థానములకు 123 మంది నామినేషనులు దాఖలు చేశారు. 4 నామినేషనులు రద్దుఅయినాయి. 27 గురు ఉపసంహరించుకొన్నారు. కాంగ్రెసు 33 స్థానములకు పోటీచేస్తోంది. కమ్యూనిస్టు పార్టీ 16 స్థానములకు నామినేషనులు వేసింది. ముస్లింలీగు 8 స్థానములకు పోటీ చేస్తోంది. తక్కిన నామినేషన్లవారు స్వతంత్రంగా పోటీ చేయాలని సంకల్పించినవారు. కాంగ్రెసుకు మూడు స్థానములు పోటీలేకుండా వచ్చాయి. వారు డా॥ జంధ్యాల దక్షిణామూర్తిగారు, పావ 8 సుందరమ్మగారు, సీతంరాజు సీతారామమ్మగారు. కాంగ్రెసుకు టిక్కెట్లుకోసం అర్జించి సఫలత పొందనివారుకూడా కొంత మంది కాంగ్రెసు అభ్యర్థులతో పోటీచేస్తున్నారు. స్థానిక కాంగ్రెసువాది డా॥ ఘంటశాల సీతారామశర్మగారు కూడా కాంగ్రెసు అభ్యర్థిపై పోటీచేస్తున్నారు.

నెల్లూరు

నెల్లూరు, సెప్టెంబరు 1: ఈ పట్టణ మునిసిపల్ ఎన్నికల సందర్భంలో 9మంది కాంగ్రెస్ అభ్యర్థులు, 5 గురు ముస్లింలీగు అభ్యర్థులు, ఒకస్త్రీ స్వతంత్రపోటీలేకుండా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ అభ్యర్థులపేర్లు వరుసగా చుండూరి వెంకటరామాంజం సెట్టి, బిడ్డు దామోదరం, వేగూరు వెంకటప్పయ్య, ముత్తరాజా గోపాలరావు, ఆనం వెంచుసుబ్బారెడ్డి, సుంకు వెంగలరామ సెట్టి, పోటూరు బాలసరస్వతమ్మ, బద్ద పెద్దయ్య, మందా పాపయ్యగార్లు. ముస్లింలీగ్ అభ్యర్థుల పేర్లు వరుసగా సీదాగర్ మహబూబ్ ఖాన్ సాహెబు, రహ్మద్దీ మహమ్మద్ అన్సారీ సాహెబు, జఫా రహమ్మద్ సాహెబు, మహమ్మద్ రంతు సాహెబ్, డా॥ మహమ్మదు సలాం సాహెబు గార్లు. స్త్రీ స్థానసీటుకు పోటీలేకుండా ఎన్నికయినవారు శ్రీమతి ఎం. ఎల్. మేరీగారు.

పట్టణ మునిసిపల్ కౌన్సిలుకు 24 సాధారణ స్థానములు 9 ప్రత్యేక స్థానములు కలవు. (స్వ. వి.)

చిత్తూరు

చిత్తూరు, సెప్టెంబరు 1: యీ పట్టణ మునిసిపల్ ఎన్నికల సందర్భంలో 7 గురు పోటీ లేకుండ ఎన్నికయారు. ఏబులు జేమ్సు (1 వ వార్డు), సరవనాయుడు (8 వ వార్డు), చంగల రాయుడు (హరిజన్, 8 వ వార్డు), సుబ్రహ్మణ్యం సెట్టి (9 వ వార్డు), జనాబ్ అబ్బాస్ సాహెబు (12 వ వార్డు), సి. ఎస్. పంచాక్షర మొదలియార్ (14 వ వార్డు, స్త్రీల స్థానం) మిగిలిన 14 స్థానములకు పోటీయున్నది. (స్వ.వి)

ఒంగోలు

ఒంగోలు, ఆగస్టు 29: యీ పట్టణ మునిసిపల్ ఎన్నికలకు యీ క్రిందివారు అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలుచేశారు. చాకిరి కృష్ణస్వామి (1 వ వార్డు), నక్కాల కనకయ్య (హరిజన్ 1 వ వార్డు), ఎస్. జనార్దనరావు (2 వ వార్డు), బండారు రామయ్య (3 వ వార్డు), షేక్ రహీం సాహెబ్ (3 వ వార్డు, ముస్లిం) పెద్దిబొట్ల రామచంద్రరావు (4 వ వార్డు), పాంచాలవరపు ప్రసాదరావు (5వ వార్డు) పూరిమిట్ల రామదాసు (6 వ వార్డు), తాతా రామకృష్ణయ్య (7 వ వార్డు), డా॥ జి. రాఘవాచార్యులు (8 వ వార్డు), చుండూరు సుబ్రహ్మణ్యం (9 వ వార్డు), దేసు సుబ్రహ్మణ్యం (10 వ వార్డు), పువ్వాడ వెంకటసుబ్బయ్య (11 వ వార్డు మాజీ పురపాలక ఉపాధ్యక్షులు), కల్లూరి సోమయ్య (13 వ వార్డు), బైరపనేని శ్రీరాములు (14 వ వార్డు), కటారు లక్ష్మయ్య (15 వ వార్డు) శ్రీమతి కురుగంటి అన్నపూర్ణమ్మ (16 వ వార్డు) గార్లు. మొత్తం 16 స్థానములకు 50 నామినేషన్లు దాఖలు చేయబడినవి. (స్వ. వి.)

ఏలూరు

ఏలూరు, సెప్టెంబరు 1: స్థానిక మునిసిపాలిటీలోని 33 స్థానాలకు 88 గురు పోటీ చేస్తున్నారు.

వీనిలో 12 వ వార్డు కాంగ్రెసుఅభ్యర్థి అయిన శ్రీ వీరమాచనేని వెంకటనారాయణగార్కి పోటీ ఎవరూ లేనందున వారు ఎన్నుకోబడినట్లే భావించవచ్చును. మిగతా 32 స్థానాలకు కాంగ్రెసు తరఫున 30 మంది, మాజీ స్పీకరు శ్రీ ... రాజు వెంకట్రామారావుగారి పార్టీ తరఫున 31 మంది, కమ్యూనిస్టుపార్టీ తరఫున 11 మంది, ఏపార్టీకి చెందనివారు 10 మంది పోటీ చేస్తున్నారు. స్వ. వి.

కర్నూలు

కర్నూలు, సెప్టెంబర్ 2: ఈ పట్టణ మ్యునిసిపల్ ఎన్నికల సందర్భంలో ఎన్నికల అఫీసరయిన ఎస్. సి. రామయ్యగారు 11 మంది సభ్యులు పోటీలేకుండా ఎన్నికయారని తెలియజేశారు. ఎ. రామకృష్ణారెడ్డి (1 వ వార్డు), దావూద్ ఖాన్ మంతోజాయ్ (4 వ వార్డు), పందిటి వల్లయ్య (6వ వార్డు) ఎం. ఎ. రామయ్య (8 వ వార్డు) సాగాపురం సంక్రయ్య (9 వ వార్డు), ఈస్సేసల్లి గిడ్డయ్య (12 వ వార్డు), పేలాల కొండయ్య (20 వార్డు), జంబాల సంక్రయ్య (22 వ వార్డు) ఎ. బయ్యన్న (హరిజన్) డి. ఎస్. జాన్ పతి (స్త్రీల ప్రత్యేకస్థానం) మిగతా 17 సీట్లకు 40 మంది అభ్యర్థులు పోటీ చేయు చున్నారు.

తాడిపత్రి

కర్నూలు సెప్టెంబరు 1: యీపట్టణ మునిసిపల్ కౌన్సిలు 17 స్థానములకు 42 అభ్యర్థులు పోటీచేయుచున్నారు. ముగ్గురు ముస్లింలు పోటీలేకుండ ఎన్నికయారు. మిగతావానికి 11 మంది కాంగ్రెసు అభ్యర్థులు పోటీచేయుచున్నారు. స్వ. వి

బళ్లారి

బళ్లారి, సెప్టెంబరు 2: ఈ పట్టణ మునిసిపల్ కౌన్సిలులో 33 ఓట్లు వున్నాయి. కాంగ్రెసు యీ ఎన్నికలలో పోటీచేయుటలేదు. పోటీ లేకుండా 19 మంది ఎన్నికయారు. వారిపేర్లు ఇవి: శ్రీమతి జానకిబాయ్, డి. హెచ్. వంకోబారావు, శామ్యూల్, కంద్ర సిద్దప్ప, షేక్ అహమ్మద్, కప్పస్వామి, అబ్దుల్ రజాక్, ముందులూరు గంగప్ప, ముల్లంగి గూలప్ప, ఎ. బసప్ప, శాంతోజిరావు, దుర్గప్ప, గఫార్ ఖాన్, వి. ఎం. గిరి, డి. ఎస్. హనుమంతరావు, పరసురామప్ప, సుబ్బనాయుడు, అబ్దుల్ ఖాదర్, జాలీల్ గార్లు. (స్వ. వి.)

నంద్యాల

నంద్యాల, ఆగస్టు 30: ఈ పట్టణ మునిసిపాలిటీలో 22స్థానములకు 70 మంది అభ్యర్థులు నామినేషను దాఖలు చేశారు. ఎన్నిక ఆఫీసరు శ్రీ ఎస్. ఎ. బగ్గారావుగారు వాటిని పరిశీలన చేసి అంటిని త్రోసివేశారు. నామినేషను దాఖలు చేసిన 70 మంది అభ్యర్థులలో 17 మంది కాంగ్రెసువారు. కాంగ్రెసు టిక్కెట్టు నిరాకరింపబడిన కొందరు కాంగ్రెసువాదులు, కాంగ్రెసుఅభ్యర్థులకు పోటీగా తమ నామినేషన్లను దాఖలు చేశారు. కాంగ్రెసు టిక్కెట్టు ఈయబడిన కొందరు తమ నామినేషనులను దాఖలు చేయలేదు.

పాలకొల్లు

పాలకొల్లు, ఆగస్టు 29: పాలకొల్లు మునిసిపాలిటీలో ఉన్న 17 స్థానములకు 50 నామినేషన్లు దాఖలుచేయబడినవి. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘమువారు నిర్ణయించిన 17 గురు అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. అభ్యర్థులుగా నిలువదలచి, కాంగ్రెసుకు దరఖాస్తుపెట్టి, కాంగ్రెసుచే నియమింపబడని మానేపల్లి చినవెంకన్న, గెద్దరెడ్డి పురుషోత్తం, అత్యం నృసింహమూర్తిగార్లు, కాంగ్రెసు అభ్యర్థులకు పోటీగా నామినేషన్లు దాఖలుచేశారు. లోగడ మునిసిపాలిటీ ఛైర్‌మన్‌గా ఉండిన బోళ్ల వెంకటసుబ్బారావు, మాచ్చర్ల వెంకటసుబ్బారావుగార్లు కూడ నామినేషన్లు దాఖలుచేశారు. (స్వ. వి.)

ముస్లింలీగ్ వైఖరి

గుంటూరు, సెప్టెంబరు 2: అఖిలభారత ముస్లింలీగ్ సభ్యుడు ఎం. ఏ. సలామ్ (ఎం. ఎల్. ఏ.) గారు యీక్రింది ప్రకటన చేయుచున్నారు:

'ఆంధ్రదేశములోని మ్యునిసిపల్ ఎన్నికలలో ముస్లింలీగ్ తరఫున ముస్లిం అభ్యర్థులు పాల్గొనవచ్చునా, అని చాలచోట్ల నుండి నాకు ఉత్తరములు వచ్చుచున్నవి. ఎన్నికలలో ముస్లింలీగ్ తరఫున ముస్లిం అభ్యర్థులు పాల్గొనవచ్చునా లేదా అను విషయమును రాష్ట్ర ముస్లింలీగ్ సంఘమువారు ప్రకటించాలి. కాని ఇంతవరకు అటువంటి ప్రకటనేమీ వెలువడలేదని నేను పొమానిచ్చుచున్నాను. ముస్లిం అభ్యర్థులు ఎవరైన ఎన్నికలలో పోటీచేయుచున్న యెడల అది వారి స్వంత ప్రాతిపదిక మీదనే. ముస్లింలీగ్ తరఫున మాత్రము కాదు. ముస్లిం వారి కిష్టమైనవారికి ఓటు చేసుకోవచ్చును.

హిందూపురములో ప్లేగు వ్యాప్తి

హిందూపురం, ఆగస్టు 30: ఇచట గత రెండు వారములుగా ప్లేగు వ్యాపించి, బాగా జరుగుచుండినను ... ఇప్పటికి సుమారు 25 మంది చనిపోయారు. 45 మందికిపైగా ప్లేగు తగిలింది. పురములో ప్రతిచోటా ఎలుకలు విస్తారముగా పడుచున్నవి. హరిజనులు ఏను ఆరోగ్యశాఖవారు ఏర్పరచిన మకాములలోనికి వెళ్లారు. ఆరోగ్యశాఖవారు, స్థానిక రెడ్ క్రాస్ వారు నివారణోపాయములు చేస్తూ వున్నారు. సుమారు 15 వేల మందికి ఇనాకులేషను వేయుట మైనది.

నిస్తుబకాయి వసూళ్లకు ప్రత్యేక సిబ్బంది

తిరుపతి తిరుమల దేవస్థాన సంఘం తీర్మానాలు

తిరుపతి, ఆగస్టు 30: తిరుపతి తిరుమల దేవస్థాన సంఘ సమావేశము మొన్న జరిగింది. శ్రీ గోపతి నారాయణస్వామి శెట్టిగారు అధ్యక్షత వహించారు. జమీందారీబిల్లు అమలుజరిగేలోగా సంస్థాన భూములలో కిస్తీ బాకీలు వసూలుచేయుటకు ప్రత్యేక సిబ్బందిని నియమించడానికి తీర్మానించారు. దేవస్థాన ధర్మకర్త శ్రీ మహంతు ప్రయాగ దాస్‌గారి శిలావిగ్రహమును ప్రతిష్ఠచేయుటకు అనుమతి నిచ్చారు. 200 మంజూరుచేశారు. రాష్ట్రవిద్యార్థి నిధికి రు. 500 మంజూరుచేశారు.

తిరుపతి ప్రాచ్యకళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనము ఉచితముగా పెట్టుటకు రు. 5000 మంజూరు చేశారు.

శ్రీ వెంకటేశ్వర కళాశాల విద్యార్థులలో అన్ని మతస్థులకు ఒకే హాస్టలుండవలెననీ సహపంక్తి యిష్టములేనివారికి నెల 1-కి 15 రు. స్టయిపెండు యిచ్చుటకును తీర్మానించారు. (స్వ. వి.)

ఆంధ్రరాష్ట్ర దీక్షానిధి

పున్నయ్యశాస్త్రిగారి ప్రకటన

గుంటూరు, ఆగస్టు 24: ఆంధ్ర మహాసభ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. వి. పున్నయ్యశాస్త్రిగారీ క్రింద ప్రకటన చేయుచున్నారు.

ప్రత్యేకాంధ్ర రాష్ట్రము కొరకు 35 సం. నుండి ఆంధ్రమహాసభ కృషి చేయుచున్నది. కాని యింతవరకు రాష్ట్ర సిద్ధి కలుగలేదు. ఇప్పుడు జాతీయ నాయకులు అధికారములో వున్నారు. ముక్కోటి ఆంధ్రులు తమజన్మహక్కు కొరకై తీవ్రతరాందోళన చేయవలెను. దేశంలో స్వరాజ్యం వచ్చింది. ఆంధ్రులు స్వరాష్ట్రం సాధించాలి. ఓఢ్రులు, తమిళులు, కర్నాటకులు, ఆంధ్రుల భూభాగాలను గురించి వివాదాలు తెస్తున్నారు. ఆంధ్రరాష్ట్ర నిర్మాణమునకు భారత ప్రజాపరిషత్తును ఒప్పించేబాధ్యత ఆంధ్ర ప్రజానీకం పైన ఉంది. అందుకు అందరూ సఖ్యంగా పని చేయవలెను. సరిహద్దు నిర్ణయత్వంలో జరుగునట్లు చూడవలెను.

ఇందుకై ఆంధ్రరాష్ట్ర దీక్షానిధి ఒక లక్షరూపాయలువసూలుచేయ ఆంధ్రమహాసభ నిశ్చయించింది. శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు గుంటూరులో యీ నిధిని ప్రారంభించారు. ఇప్పటికి రు. 2276/ వసూలయింది. నిధిని పూర్తి చేయుటకు ఆంధ్రులందరు వెంటనే విరాళాలు పంపాలని కోరుచున్నాను.

'చేతివృత్తులను పునరుద్ధరించాలి'

శిల్పపారిశ్రామికులమహాసభ తీర్మానము

నిడుబ్రోలు, ఆగస్టు 26: నూతన జాతీయప్రభుత్వమువారు వివిధచేతి వృత్తులను పునరుద్ధరించుటకు పూనుకొనవలెనని కోరుతూ నిన్న జరిగిన పొన్నూరు, నిడుబ్రోలు, దారు, లోహ శిల్పపారిశ్రామిక సంఘ మహాసభలో తీర్మానించారు. శ్రీ పోతకమూరి సుబ్రహ్మణ్యంగారు అధ్యక్షత వహించారు. సంఘస్థాపన ఉద్దేశ్యములనుగూర్చి, పూర్వ శిల్పకళావైభవమునుగూర్చి, ప్రభుత్వము శిల్పకళను ప్రోత్సహింపవలెనని కె. మల్లికార్జునరావు, వి. చిన్నయాచారి, వి. సుబ్బారావుగార్లు ఉపన్యసించారు. ఇండియన్ యూనియన్లో చేర నిరాకరించిన నిజాం ప్రభుత్వచర్యను గర్హించుతూనూ, ప్రజాప్రభుత్వస్థాపనకొరకు ఆ ప్రజలుచేయుచున్న పోరాటమును బలపర్చుతూనూ, వారికి అన్ని విధములసహాయము చేయుటకును తీర్మానించారు. క్రొత్తసంవత్సరానికి అధ్యక్షుడుగా బెల్లకొండ సుబ్బయ్య, కార్యదర్శిగా కందుల భద్రయ్య, కోశాధికారిగా త్రాసుల నరసింహాచారిగార్లు ఎన్నికయారు. స్వ. వి.

ఎ. జి. టి. ఇన్‌స్టిట్యూట్ విద్యార్థుల సమ్మె

వుయ్యూరు, ఆగస్టు 31: స్థానిక ఎ. జి. టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్ విద్యార్థి ఎం. నరసింహారావుగారీ క్రింది ప్రకటన చేయుచున్నారు.


ఈ ఇన్‌స్టిట్యూటులో 200 మంది మిలిటరీలో పనిచేసిన బీదవిద్యార్థులు తరఫీదు పొందుతున్నారు. వీరిని సూపరైజర్లు, అధ్యాపకులు విద్యార్థులను నిరసన భావముతో చూచుచున్నారు. తమకిష్టముకాని విద్యార్థిని ఏదో ఒక సాకుతో వెళ్లగొడుతున్నారు. మొన్నటిదినము ఆవిధముగా వి. ప్రకాశం అనేవిద్యార్థిని కళ్లజోడు పెట్టుకొనలేదనే కుంటిసాకుతో బయటకు పంపివేశారు. అతనికి దృష్టి సరిగానే ఉన్నది. ఈసంగతిని సూపరైజరుకు చెప్పబోయినా లాభము లేకపోయింది. విద్యార్థులంతా సమావేశమై 8 గంటలలోగా సంయుక్తజవాబు యీయవలసినని అధికారులకోరారు. లేకపోయినచో సమ్మెచేయుటకు నిశ్చయించారు. విద్యార్థులకు జవాబు రానందున నిన్నటిదినము నుండి సమ్మె ప్రశాంతముగా పికెటింగ్ లేకనే జరుగుచున్నది.

అనకాపల్లి హైస్కూల్ విద్యార్థుల సమ్మె

అనకాపల్లి, ఆగస్టు 30: స్థానిక మునిసిపల్ హైస్కూల్ హెడ్మాష్టరు అడిదము నారాయణమూర్తిగారి సర్వీసు అయిపోవుటచే అధికారులు వారిని పదవినుండి తొలగించి రెండవ హెడ్మాష్టరు యం. కొండలరావుగారిని హెడ్మాష్టరు పదవిని 1-9-47 సోమవారమునుంచి తీసుకోమని ఉత్తర్వు చేశారు. యస్. యస్. యల్. సి. విద్యార్థులు అడిదము నారాయణమూర్తిగారికి ఒక సంవత్సరము గడువు యిప్పించవలసిందనిన్నీ, లేదుసరి యం. ఎ. యల్. టి. ప్యాసు అయిన మాష్టరుగారిని హెడ్మాష్టరుగా నియమించుమని పైఅధికారులను కోరారు. అధికారులు అది ఆలకించక పోవుటచేతను, కొండలరావుగారిని హెడ్మాష్టరుగా నియమించుటచేతను 29 వ తేదీన విద్యార్థులు సమ్మెచేశారు. సమ్మె సందర్భమున స్కూలువద్ద నలుగురు పోలీసులు ఇద్దరు ఇన్‌స్పెక్టరులు, కమీషనరు వచ్చి అల్లరులు జరుగకుండా చూచిరి. సమ్మె ఆ రోజంతయూ జయప్రదముగా సాగినది.

విద్యార్థి విషాదమరణం

బందరు, ఆగస్టు 20: నెల్లూరు వాస్తవ్యుడు స్థానిక హిందూకళాశాలలో బి.ఏ. ప్రథమ సంవత్సర విద్యార్థి ఘాలి హాస్టల రామకృష్ణారావు శవము నిన్న మధ్యాహ్నము కాలేజీ ఆవరణలో దక్షిణదిశనున్న రెండు అడుగుల నీరు గల కొలనులో కనుపడింది. ఈ విద్యార్థి కొద్ది దినముల నుండి జబ్బుగా వున్నాడని, వ్యాధి ప్రమాదకరముగ నున్నదని అతని స్నేహితులు నెల్లూరునకు తంతి పంపారు. ఈ విద్యార్థి కాలనకు షుమారు 3 ఫర్లాంగుల దూరములో బచ్చుపేట మండలోని గదులలో నివసించేవాడు. నిన్న సాయంకాలమే పోలీసువారు శవమును పోస్టుమార్టెమ్‌కు పంపిరి. ఈ ఉదయము అతని సోదరుడు నెల్లూరు నుంచి వచ్చి శవమును గుర్తించినాడట. పోలీసువారు కేసును దర్యాప్తు చేయుచున్నారు.





నోటీసు

నా కుమారుడు చి॥ చలువాది వరదయ్య దుర్వ్యసనములకు లోనై తిరుగుచూ అచ్చటచ్చట అప్పులు అడుగుచున్నట్లు నాకు తెలియుచున్నది. అతనికి ఎవ్వరున్ను అప్పులు యివ్వకూడదు. ఆటుల ఎవ్వరు గాని అప్పులు యిచ్చిన ఏ విధమైన వ్రాతలు వ్రాయించుకున్నయెడలను అవి ఏవిన్ని నన్ను గాని, నా యితర కుమార్తుని గాని బద్ధపరచజాలవని యిందువలన సర్వ [illegible]యినవారికి తెలియపరచడమయినది.

(సం) చలువాది వెంకటసుబ్బయ్య,
[illegible]-8-47. [illegible], ఒంగోలు తాలూకా.

జొన్నలకు కూడా కొరత
ఆహారశాఖా మంత్రి రాజన్‌గారి ఉపన్యాసము

కర్నూలు, సెప్టెంబరు 2:

రాష్ట్రపు రెండవ మారు [illegible] చాలా కష్టకాలము. కర్నూలు జిల్లా ప్రజలు అవసరమునకై బయటి ప్రాంతముల నుండి ధాన్యము సప్లయి చేయబడునను ఆశతో ఉండవద్దు. కనుక భూస్వాము లందరును రమునకు హెచ్చుగా నిల్వయున్న ధాన్యమును గవర్నమెంటుకు అమ్మవలెను. జిల్లాలోని అన్ని ప్రాంతములకు యీ జిల్లాలోనివంటు సరిపోవునట్లుగా చేయవలెను. ఆహార విషయములో కర్నూలు జిల్లా స్వయం సమృద్ధముగా నుండవలెను.

అని ఆహారశాఖామంత్రి రాజన్‌గారు నేటి [illegible] కర్నూలులో ఆహారశాఖోద్యోగులు, భూస్వాములు [illegible] ఉపన్యసించుచు అన్నారు.

మంత్రిగారు ఇట్లా ఉపన్యసించారు:

రాష్ట్రీయ ప్రభుత్వమున్నూ, కేంద్రప్రభుత్వమున్నూ అపారమైన ధనవ్యయము చేసి ఈ కేపనింగు పద్ధతిని కొనసాగించుచున్నవి. కారణమేమనగా అందరికీ ఆహార పదార్థములను సప్లయి చేయవలెననియే ప్రభుత్వ సంకల్పమైయున్నది. గత మూడు సంవత్సరముల నుండియు ఒక స్థిరమైన ధర ప్రమాణములో ప్రజలకు ఆహారధాన్యమును గవర్నమెంటు సప్లయి చేయగల్గుచున్నది. గనుక గవర్నమెంటు నిర్వహించుచున్న ఈ కార్యభారము మీ రందరును గ్రహించవలెను. ఇట్టి పరిస్థితిలో ఎవరైనను ధాన్యమును అధికంగా నిల్వచేసి దాచుకొనుచున్నట్లయితే, అది కేవలము లోకవంచనకును అక్రమ [illegible] లకు, [illegible] ప్రజాప్రభుత్వ సర్గము సహించజాలదు. కనుక మీ జిల్లాలోని ప్రజలు దేశమందు [illegible] కాపాడుటకై అమ్మకలిగినంతవరకు మీ వద్దనున్న ధాన్యమును అమ్మవలెనని కోరుచున్నాను. ప్రజలు [illegible] జనసంఖ్య తగ్గిపోగలదు. అప్పుడు మీ వ్యాపాయపు పనులకు తగినజనం మీకు లభించదు. కర్నూలుజిల్లా లోటుజిల్లా అని సామి తెలియును. ఇతర జిల్లాలనుండి ప్రభుత్వము ద్వారా సాలీనా 10 వేల టన్నుల ధాన్యం ఈ జిల్లాకు సప్లయి అగుచున్నది. కాబట్టి మీ [illegible] కృతజ్ఞతాబుద్ధితో [illegible] భూస్వాములు తమవద్దనున్న అధిక ధాన్యమును గవర్నమెంటుకు అమ్మి జిల్లాలోని ప్రజలకు సప్లయి చేయుటకు తోడ్పడవలెను.

సెప్టెంబర్ 4-వ వారం తర్వాత కరువు

ప్రస్తుతము గవర్నమెంటువద్ద ఉన్న వరకు యీ సెప్టెంబరు నెల మూడోవారం వరకు యీ రాష్ట్రమునకు సరిపోవును. అటుపిమ్మట కరువు ప్రాప్తించును. తగినంత ధాన్యము యీలోగా సేకరింపబడవలెను. మీ జిల్లాలోని అనేక తాలూకాలలో ఏయ్యం [illegible] ప్రజలు చాలా చిక్కులపాలగుచున్నారనియు మీ జిల్లా కలెక్టరు చెప్పెను. కాని మద్రాసు ప్రభుత్వము యీ జిల్లాకు బయటినుంచి ధాన్యమేమియును సప్లయి చేయజాలదు. కాబట్టి మీ జిల్లాలోని ధాన్యమునే సేకరించుకొని, రాబోవు రెండు మాసములున్నూ సంబాళించుకోవలెను. కర్నూలు జిల్లాలో నిల్వధాన్యం చాలామందివద్ద ఉన్నది. [illegible] [illegible] వ్యాపారము చేయుటకు వారికి [illegible] మీ జిల్లాలోని [illegible] వాడరాదు. భూస్వాము లెంతటివారలు ధాన్యమును దాచి [illegible] సేకరించుటలో ప్రభుత్వోద్యోగులకు కష్టములు [illegible] తెలియును. [illegible] విధానమును అమలుపరచి ధాన్యసేకరణ చేయవచ్చునుకాని, ప్రజాప్రభుత్వ [illegible] అట్టి [illegible] చేయదలచుకొనలేదు.

[illegible] ప్రభుత్వపు కొత్త శాసనమును తయారు చేసినది. [illegible] ప్రభుత్వమునకు తోడ్పడుటకై కట్టుదిట్టములు చేయుచున్నారు. మద్రాసు ప్రభుత్వమువారు యీటువంటి శాసన నిబంధనలను అమలుపరచుటకు సాధ్యమే. కాని, భూస్వాములకు [illegible] పని నెరవేరినచో మన ప్రధానమంత్రి [illegible] చున్నారు.

జొన్నలకు కొరత

జొన్నలకు కూడా కొరతను [illegible] చేసిన [illegible] మద్రాసు [illegible] ఉత్తర్వును జారీ చేసెను.

ఈ జిల్లాలోని ధాన్యసేకరణ [illegible] ధాన్యసేకరణకు సప్లయి [illegible]

గుంటూరు ముస్లిం ట్రైనింగ్‌స్కూలు రద్దు
ప్రభుత్వ ఉత్తరువుపై సలామ్‌గారి ఆధిక్షేపణ

బెజవాడ, సెప్టెంబరు 3: గుంటూరు ముస్లిం ట్రైనింగు స్కూలును రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తరువు చేసింది.

ఆ ఉత్తర్వును పురస్కరించుకొని అ. భా. ము. లీగు సభ్యుడు, చెన్నరాష్ట్రీ శాసనసభ సభ్యుడు జనాబ్ ఎం. ఏ. సలామ్‌గారీ విధంగా ఒక ప్రకటన చేశారు:

గుంటూరులోని ముస్లిం ట్రైనింగు స్కూలును రద్దుచేస్తూ విద్యామంత్రి నిరంతరంగా నిన్న ఉత్తరువులు పంపారు. ఆంధ్రదేశములోనున్న 10 లక్షల మహమ్మదీయులకు యిది ఒక్కటే దిక్కు. వీరు ఆర్థికంగా, విద్యావిషయకంగాను చాలా వెనుకబడియున్నారు. అల్పసంఖ్యాకుల విద్యాభివృద్ధిని గురించి ఆలోచించక యీ చర్యను ప్రభుత్వం తీసుకొన్నారు. మనము స్వాతంత్ర్యోత్సవములను జరిపి ఎంతో కాలము కాలేదు. మనము స్వతంత్రులమైనందుకు ఆనందించుచున్నాము. కాని స్వాతంత్ర్యముయొక్క ఫలితము యిటువంటి ఉత్తరువుల రూపంలో మనకు సాక్షాత్కరించుచున్నది. ప్రభుత్వము తమ నిర్ణయమును పునఃపరిశీలించుకోవలసిందిగా కోరుచున్నాను. పాఠశాల ఎప్పటివలె తిరిగా సక్రమముగా పనిచేయవలసినదని ఆంధ్రదేశములోని మహమ్మదీయులందరు ప్రభుత్వమునకు టెలిగ్రాములు పంపవలెనని కోరుచున్నాను.

క్రైస్తవులకు హరిజనులతో సమాన హక్కులు

నెల్లూరు, ఆగస్టు 31: క్రైస్తవులకు హరిజనులతో సమానమైన హక్కులు యివ్వవలెనని నెల్లూరుజిల్లా క్రైస్తవకాంగ్రెసు మహాసభలో తీర్మానించారు. మహాసభకు డా॥ ఎవ్వరు మున్నంగి [illegible] అధ్యక్షత వహించారు.

కాంగ్రెసు సంస్థలో క్రైస్తవులందరు ప్రాథమికసభ్యులుగా చేరవలెననీ, కొండపడ్డి గ్రామకమిటీలు రద్దు చేయవలెననీ, ఇన్‌ఫార్మల్ రేషనింగు [illegible] చేయవలెననీ తీర్మానాలు చేశారు. అంటరానితనమును నిర్మూలనచేయు చట్టమును త్వరలో అమలుజరుపవలెనని ప్రభుత్వమును కోరుతూ తీర్మానించారు.

రాబోయే సంవత్సరానికి అధ్యక్షుడుగా వైరాల, కార్యదర్శిగా [illegible] స్వామి నాయుడు గార్లు ఎన్నికయారు.

పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెసు కార్యాలయం

ఏలూరు, సెప్టెంబరు 1: ఆంధ్రరాష్ట్ర రాజకీయ మహాసభ సందర్భంలో పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెసు కార్యాలయము 84 [illegible] నుండి, [illegible] మార్చబడినది. ఈ నెల 6,7,8,9 తేదీలలో కార్యాలయము మదరాసులో నుండునని పి. వెంకటేశ్వరరావు (కార్యాలయ కార్యదర్శి) గారు వ్రాయుచున్నారు.

దలలో [illegible] పని సాగించదగు. [illegible] కనపడెను. బాహాబంధు అశ్వనీ సమావేశంలో ఆహార ధాన్యపరిస్థితినిగూర్చిన లెక్క వివరములు 1943 నుండి నేటి వరకు నివేదించబడును. ఇంతవరకు అనుసరింపబడిన వ్యవహార విధానమున్నూ ఇకముందు జరుగవలసిన కార్యక్రమమున్నూ వివరింపబడును. [illegible] పద్ధతి [illegible] ధాన్యసేకరణ చేయబడునని మీకు [illegible] రాష్ట్రీ [illegible] ధాన్యసేకరణ జరుగుచున్నప్పుడు అక్కడక్కడ కొన్ని వ్యవహార లోపములు జరుగవచ్చును. కాని అవి పెద్దవిషయములు కావు. చిన్న [illegible] అన్యాయము [illegible] ఈ జిల్లాలో [illegible] గవర్నమెంటువారు [illegible] ధాన్యమును [illegible] సప్లయి చేయవలెనని మాత్రము [illegible] గవర్నమెంటు [illegible]

రాజన్‌గారు [illegible] భూస్వాము [illegible] 4,570 బస్తాల ధాన్యమును [illegible]

[illegible] కర్నూలుజిల్లాలో 4,760 [illegible] రు. 12,700 [illegible] 1947 [illegible] 1607 [illegible] 4,676 [illegible]

కోరాపుట్టు ఆంధ్రులకు అపకారం
ఒరిస్సాప్రభుత్వ చర్యకు అధిక్షేపణ

జయపురం, సెప్టెంబరు 1: కోరాపుట్టి ఆంధ్రసంఘ కార్యదర్శి [illegible] గారిట్లు వ్రాయుచున్నారు: జయపురములోని ఆంధ్రులు [illegible] డాక్టరు జి. కామేశ్వరరావుగారి అధ్యక్షతను ఆగస్టు నెల 31 తేదీని శ్రీ [illegible] రావుగారి యింటిలో సమావేశమైరి. జయపురం, కోరాపుట్, నౌరంగపురం తాలూకాలలో కోర్టు వ్యవహారభాషగా తెలుగు ఉపయోగించబడరాదని ఒరిస్సా రాష్ట్రీ గవర్నమెంటు ఉత్తరువు జారీ చేసింది. అందుకు యీ సభవారు తమ అసమ్మతిని అసంతృప్తిని తెలియజేసిరి. చాలామంది ప్రముఖులు సభలో ఉపన్యసించిరి. ఈరీతిగా ఒరిస్సా గవర్నమెంటు ఉత్తర్వు జారీచేయుటవల్ల తెలుగు వక్తులకు ఎక్కువ [illegible] కలుగుచున్నది. చాలామంది ఆంధ్రన్యాయవాదులు లక్షల నాలుగుమాసాలకును పిటీషనులు వ్రాసి జీవించెడి ముద్దాయిలకును జీవనోపాధి లేకుండా పోవునని డి. రంగరావుగారును తూటికి అప్పారావుగారును సభలో చెప్పిరి. ఈ ఉత్తరువు విషయమై తమ అసమ్మతిని తమ జిల్లా సంఘము ద్వారా మాత్రమేగాక ఆంధ్రకాంగ్రెసు కమిటీ ద్వారా కూడా వెల్లడించి ఆందోళన చేయవలసియున్నదనిరి.

నిమ్మ జగన్నాథయ్యగారు మాట్లాడుచు ఆంధ్రరాష్ట్రీయ ప్రత్యేకముగా ఏర్పడుటకు సిద్ధముగానున్నది. గనుకను, పరిహార్దు నిర్ణయమై [illegible] సున్నది గనుకను ఈ పరిహార్దుప్రాంతాల జనసంఖ్యావివరములు మొదలైన లెక్కలను ఆ కమిటీయెదుట నివేదించుటకై సిద్ధముగా చేయవలెనని చెప్పిరి. ఈపని సాధించు [illegible] ఆంధ్రుల యీ సంఘమునకు వివిధముల నొసంగి ధనసహాయమును చేయవలెననిరి. ఇంకా టి. వి. పరసింహం, వి. రామారావు, పి. ప్రకాశరావు, [illegible] వెంకటేశ్వరులు, వి. [illegible] మూర్తి గార్లు ఉపన్యసించిరి.

8-8-47 తేదీని ఒరిస్సా గవర్నమెంటు వారీ చేసిన ఉత్తరువును రద్దుచేయవలెనని కోరుచు ఒక తీర్మానము చేయబడెను.

మొట్టూరునది నీటిమట్టం

మెట్టూరుడాం, సెప్టెంబరు 1: ఈరోజు [illegible] స్టాన్లీ రిజర్వాయర్‌లో నీరు 110. 66 అడుగులున్నది.

నాగావళినది నీటిమట్టం

[illegible], ఆగస్టు 30: ఈరోజు నాగావళినది రిజర్వాయర్‌లో నీరు 7-5 అడుగులున్నది.

సభలు సమావేశాలు

ఆంధ్రరాష్ట్రీ విద్యార్థి కాంగ్రెస్ కార్యనిర్వాహక సమావేశము యీ నెల 6,7,లలో గుడివాడ తాలూకా కాంగ్రెసు కార్యాలయములో జరుగునని కె. కృష్ణారెడ్డిగారు తెలియజేయుచున్నారు.

ఆంధ్రరాష్ట్రీ రైతు సంఘం కార్యవర్గ సమావేశము యీ నెల 14వ మదరాసులో జరుగును.

ఆంధ్రరాష్ట్రీ వ్యవసాయ కూలీ కాంగ్రెసు కార్యవర్గ సమావేశము సెప్టెంబరు 6 వ చెన్నపట్నంలో ఆంధ్రకాంగ్రెసు కార్యాలయములో జరుగుతుంది.

కిసాన్ కాంగ్రెసు సంఘ సభ్యత్వ గడువు పొడిగింపు

బెజవాడ, ఆగస్టు 26: ఆంధ్రరాష్ట్రీ కిసాన్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారీ క్రింది ప్రకటన చేయుచున్నారు.

వివిధప్రాంతాలనుండి సభ్యులను చేర్చు గడువు చాలదని వ్రాయుచున్నారు. వారి కోర్కె ప్రకారం సభ్యులను చేర్చుగడువు సెప్టెంబరు [illegible] పొడిగించడమైనది.

'విజయరామ గజపతిహాలు' ప్రారంభోత్సవము

[illegible], ఆగస్టు 26: ఆంధ్ర [illegible] మండలి [illegible] విజయరామ గజపతి హాలు ప్రారంభోత్సవము [illegible] పంతులు గారి అధ్యక్షత మొన్న జరిగెను. మండలి భవనము లేక [illegible] విజయనగర మహారాజా [illegible] 13 వేల రూపాయలు విరాళమిచ్చారు. మండలి భవనమునకు 'విజయరామ గజపతిహాలు' అని నామకరణము చేశారు. [illegible] ప్రారంభోత్సవము [illegible] జరిపారు.

[illegible] ఉపన్య సించారు. (స్వ. వి.)

మంత్రుల ఎదుట ఉద్యోగుల [illegible]
కూలీల సమ్మె
17 మంది హరిజనుల అరెస్టు

(స్వంత విలేఖరి)

నెల్లూరు, ఆగస్టు 31: నెల్లూరికి 15 మైళ్ళ దూరమునవున్న ముత్తుకూరు గ్రామములోను, పరిసర ప్రాంతములలోను ఆగస్టు నెల 9వ తేదీనుండి వ్యవసాయ కూలీల సమ్మె జరుగుచున్నది. ఇప్పటికి 17 గురు హరిజనులు అరెస్టుచేయబడినారు. వీరిలో 10,14 సంవత్సరాల బాలురుకూడా వున్నారు.

హరిజనుల కోర్కెలు ఇవి: జీవితకాలము అన్ని తలకుమించిన ధరలలో వున్నందున కాటు కొలమునకు [illegible] 3½ సేరులకు బదులుగా 5 సేర్లు ఇవ్వవలెను. [illegible] ఇవ్వవలెను. [illegible] కనీసపు కొల్లలను వచ్చి చక్క ఇతర ప్రదేశములనుండి కూలిజనమును తెప్పించరాదని, పై అధికారులే యిచ్చి వ్యవసాయము [illegible] చేయించుకొనుచున్నారు.

హరిజనులు అడ్డరాలు [illegible] యిచ్చినను, సరదిగాను, వారితోపాటు కూలీ పనులలో చేర్చుకొనవలసివదని ప్రతినాయకులు [illegible] నిరాకరించుచున్నారు. పోలీసు బందోబస్తుతో ఇతర కూలీలతో వ్యవసాయము జరిపించుచున్నారు. సమ్మె జరుగు [illegible] హరిజనవాడలను చుట్టూ, [illegible] కూలీలను [illegible] పోలీసు కాపలా వుంచినారు.

హరిజనుల ఈ పోలీసు నిర్బంధము తొలగించవలెనని, అనేక గ్రామములకు [illegible] కూలివాలి చేసుకొని బ్రతికెదము. [illegible] ఆకాశములతో [illegible] యున్నారు.

ఆగస్టు 30వ తేదీన నెల్లూరు నుండి శ్రీ [illegible] పొణకా కనకమ్మగార్లు ముత్తుకూరు గ్రామమునకు వెళ్లి హరిజనవాడలను స్వయముగా [illegible] కష్టములను తెలుసుకొన్నారు. రాత్రి హరిజన పాఠశాలలో పెద్ద సభ జరిగినది. ఆ సభలో [illegible] [illegible] రెడ్డిగారు, [illegible], [illegible], వీరి ఉభయులయొక్క [illegible] అధికారుల [illegible] ప్రభుత్వము [illegible] ముందుకు [illegible].

ఆంధ్రరాష్ట్ర దీక్షాదినం

[illegible], సెప్టెంబరు 1: నిన్న సాయంకాలము యిచ్చట ఖాదీ విద్యాలయములో ఒక సభ జరిగింది. శ్రీ [illegible] అధ్యక్షత వహించారు. ఆంధ్రరాష్ట్ర సత్వర నిర్మాణావశ్యకతనుగూర్చి ఎన్. ఎన్. రంగనాథాచారి, [illegible] సత్యనారాయణగార్లు ఉపన్యసించారు. ఆంధ్రరాష్ట్ర నిర్మాణము సత్వరము చేయవలెనని పండిట్ నెహ్రూను కోరుతూ తీర్మానించారు.

పిఠాపురం

పిఠాపురం, సెప్టెంబరు 1: శ్రీ [illegible] గారి అధ్యక్షతను విద్యార్థుల ఒక సమావేశము జరిగాను, ఆంధ్రరాష్ట్ర సత్వర నిర్మాణావశ్యకతను గూర్చి పలువురు ప్రసంగించారు. పట్టణ విద్యార్థి కాంగ్రెసు యాజమాన్యమున పార్కులో ఒక బహిరంగసభ జరిగింది. శ్రీ కామబుషి పత్య నారాయణవర్మగారు అధ్యక్షత వహించారు. ఆంధ్రరాష్ట్ర నిర్మాణము వెంటనే జరుగవలెనని ఆర్. బి. [illegible], ములుకుట్ల [illegible] దీక్షితులు గార్లు ఉపన్యసించారు. ఆంధ్రరాష్ట్ర నిర్మాణాన్ని ఇతర భాషాప్రయుక్త రాష్ట్రాల నిర్మాణంతో ముడిపెట్టటను ఆంధ్రులు ఎంతమాత్రము సహించలేరని తీర్మానించారు.

గూడూరు పట్టణ కాంగ్రెస్

గూడూరు, ఆగస్టు 26: గూడూరు పట్టణ కాంగ్రెసు సంఘ అధ్యక్షపదవి నుండి శ్రీ [illegible] వీరరాఘవయ్యగారు తొలగించబడినారు. నారు రాజీనామా యిచ్చుటచేతనే ఎన్నిక జరిగినది. పసుపులేటి సిద్ధయ్యగారు [illegible].

ప్రకృతికి తోడ్పాటు

ఒక్కొక్కప్పుడు ప్రకృతి కూడా దేహానికి ఆరోగ్యప్రదమైన రక్తము ప్రసాదించక పోవచ్చును. లివర్ సరిగా పనిచేయక పోవటమువల్లనే జబ్బులు ప్రవేశిస్తవి. అటువంటి [illegible] చేయటానికి లివర్ [illegible] పుచ్చుకోవలెను. అది లివర్ జబ్బులన్నిటిని [illegible].

[illegible]

[illegible] 1947 [illegible] [illegible]

1. అమ్మనబ్రోలు.
2. పుష్పగుడూరు.
3. కడవకుదురు
4. చీరాల.
5. [illegible]పురం.
6. జాపట్ల.
7. అప్పికట్ల.
8. [illegible]
9. గన్నవరం.

కాబట్టి యీ తేదీ ముందుగా శ్రీ కంట్రోలరు గారు నియమించిన తేది 30-11-47 లోగా జాగ్రత్తపడ ప్రార్థించుచున్నాము.

ఇతరులు [illegible] చారములను [illegible] నమ్మరాదు.


ఈ కంట్రోలు [illegible] వున్న కష్టసాధ్యతలు మా [illegible] తెలుసుకొనగలరు.

రావు బహద్దూర్ రావుల సుబ్బారావు అండ్ హాస్త్రి [illegible] సాంబరావు బి. ఏ. బి. ఎల్.,
[illegible] ఏజంట్లు — చీరాల.

టెండర్లు

బెజవాడ మునిసిపలు కౌన్సిలుకు తోపుడు ఎడ్లను సప్లయి చేయుటకై టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు చేరవలసిన ఆఖరుతేది 11-9-1947 సాయంత్రం 3 గంటలు. రు. 1/- మునిసిపల్ ఆఫీసులో చెల్లించి, వివరములు పొందవచ్చును.

(సం) డి. కోదండరామ రెడ్డి,
కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసరు.
మునిసిపల్ ఆఫీసు, బెజవాడ. 1-9-47.




ఈ రోజుల్లో నాగరిక సంఘం బతుకు నూనెతో ఉంది. ఆవిరి, విద్యుచ్ఛక్తిలాంటి యితర పదార్థాలున్నా; అన్ని రకాల రవాణాలకీ అది ముఖ్యంగా కావాలి. అదీగాక, పరిశ్రమలకీ, యిళ్లకీ పనికివచ్చే విద్యుచ్ఛక్తిని వుత్పత్తి చేయడానికికూడా యిది ఉపయోగపడుతుంది. మన పల్లెటూళ్లూ, చిన్నచిన్న పట్నాలూ, ఇళ్లల్లోనూ, వీధుల్లోనూ దీపాలకింకా నూనెమీదే ఆధారపడున్నాయి. అది నిజంగా మనుష్యునికి ప్రకృతిచ్చిన విలువైన పదార్థాల్లో ఒకటి. కాని, అయ్యో! అదికూడా హానికరాలైన పన్లకి ఉపయోగింపబడుతోంది.

నూనెతో నడపబడ్డ పెద్దపెద్ద విమానదళాలూ, నౌకాదళాలూ, సైనిక దళాలూ యుద్ధకాలంలో సంతోషంగా ఉన్న లక్షలాది కుటుంబాల్నీ, వేలాది పల్లెల్నీ, పట్టణాల్నీ, నగరాల్నీ నాశనం చేశాయి. తెలివితక్కువగా ఉపయోగించుకుంటే, యెంతో మంచి వస్తువులు కూడా మనుష్యునికి పరమ శత్రువులై పోతాయి.

నీకు మిగిలిన డబ్బుకూడా నీ ఉపకారం చెయ్యడానికి బదులు అపకారం చెయ్యగలదని మ వ్వెరుగుదురు [illegible] వస్తువులూ, పనిచేసేవాళ్ళూ తక్కువగా ఉన్నారు. అలా గ్రత్తగానూ, తెలివితక్కువగానూ ఖర్చు పెట్టినీ నీవింకా ధరలు పెరిగిపోవాని కుపకరిస్తున్నావు. అంటే దేశానికీ, నీకూ ప్రమాదకరమైన ఇన్‌ఫ్లేషన్ (రూపాయినోట్లను ఎక్కువగా ముద్రించడం) అన్నమాట. శాశ్వతంగా పోటు సీ కొంతకొత్తదాన్ని అవి, ధరలు తగ్గించడానికి మాకు సహాయపడకూడదా? డబ్బు దాచుకోకూడదా?

నీ డబ్బును తెలివిగా దాచుకో. ఇన్సూరెన్సూ, కోఆపరేటివ్ సొసైటీలూ, పోస్టాఫీసు సేవింగ్స్ బాంకుఎకౌంట్లూ, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్లూ, ప్రభుత్వపు అప్పులూ మంచివి.

పొలాలూ, యిళ్లూ, వెండి బంగారాలూ, నగలూ, తినుబండారాలూ, వృత్తిసామానుల్లాంటి లాభిస్తాయనే యితర సరుకులూ కొనకు. ఎందుకంటే, వాటి ధరలు తగ్గిపోతాయి.



ధరల్ని అరికట్టు
అనవసరంగా ఖర్చుపెట్టకు

భారత ప్రభుత్వం, ఫ్యూ. ఢిల్లీ, ఫైనాన్సు డిపార్టుమెంటుచే ప్రకటింపబడినది.

నోటీసు

కాకినాడలో యున్న ఎల్ఫీ టాకీసులో కె. వి. రాఘవరావుగారికి ఏవిధమైన సంబంధము లేనప్పటికి ఆయన యితరులతో ట్రాన్సాక్షన్ జరుపుచున్నట్లు తెలియవచ్చినది. ఆయనకు మరియు టాకీసుతో ఎట్టి సంబంధమున్నూ లేదని ఎల్లరకు తెలియపరచడమయినది. మరియు టాకీసులో యం. తిరుపతయ్య, టి. కె. రంగనాథంగార్లు ఉభయులూ Partners అయివున్నారు.

టి. కె. రంగనాథం, [illegible]
Managing Partner,
Elfin Talkies, Cocanada.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, G. T. Madras

రయితులకు బోనసు

సెప్టెంబరు ఆఖరులోగా యిచ్చినవారికి నగదు

మదరాసు, సెప్టెంబరు 2: మదరాసు ప్రభుత్వంవారు యిట్లు ప్రకటించు చున్నారు:—

ఈ రాష్ట్రమునందు ధాన్యముల నిలువ తగ్గిపోతున్నది. బయట రాష్ట్రాలనుండి సరకు వచ్చే అవకాశంలేదు. కనుక స్వంత నిలువలపైనే ఆధారపడి రానున్న కరువును ఎదుర్కోవాలి. కనుక ఉత్పత్తిదారు లంతా చిన్నవారు పెద్దవారు, తమకు మిగిలినదంతా ప్రభుత్వ ఏజెంటులకు దాఖలుచేయాలని ప్రభుత్వంవారు కోరు చున్నారు.

అందుకు ప్రోత్సాహంగానుండుటకై, 1947 జూలయి 1 నుండి ఆగస్టు 18 లోగా అమ్మినధాన్యానికి బోనసు నగదురూప మున వెంటనే యివ్వాలిగాని, యిదివరకు నిర్ణయించినట్లు 1948 మార్చిలో కాదని ఉత్తరువుచేసిరి. అయితే 1947 ఆగస్టు 15 నుండి సెప్టంబరు 30 లోగా ఎంతో కొంత ధాన్యం యిచ్చినవారికే, యీ నగదు బోనసు యిచ్చే సౌకర్యం ఉండును. అంతేకాక, 1947 జూలయి 1 నుండి ఆగస్టు 15 లోగా యిచ్చిన సరకునకు చెందిన బోనసుకూడాకలిపి యిప్పిస్తారు. అనగా, ఆగస్టు 15 నుండి సెప్టంబరు 30 లోగా సరకు యిచ్చినవారికి 1946 డిశంబరునుండి యిచ్చిన సరకంతటికి నగదు బోనసు యిప్పుడే ఇవ్వబడును.

ఉత్పత్తిదారులంతా యీ సౌకర్యం పొందుటకై తమవద్ద మిగిలియున్న ధాన్యం అన్ని వెంటనే ఐచ్ఛికంగా తెచ్చియివ్వ వలెను. ఎ తరగతి ఉత్పత్తిదారులు జిల్లా సప్లయి ఆఫీసరుకు, బి. తరగతివారు తాలూకా సప్లయిఆఫీసరుకు, సి. తరగతి వారు ఫిర్కా సప్లయి ఆఫీసరులకు బోనసు లకై దరఖాస్తులు పంపవలెను. దరఖాస్తులు చేరగానే బోనసు పంపకం ఏర్పాటులు వెంటనే చేయబడును.

రేమనింగు ఎప్పటను ఎత్తివేయరాదు

మదరాసు రాష్ట్రమునందు రేషనింగు గ్రామసీమలందు గూడ ఎత్తివేయరాదని మూడిస్తూ, ధాన్యసేకరణ తీవ్రతరమొనర్చి, కరవు నివారించుటకు అనేక సూచనలను రీజియనలు ఫుడ్ కమిషనరు ఆర్. ఎ. గోపాలస్వామిగారు మదరాసు ప్రభుత్వానికి పంపిరని తెలియుచున్నది.

నెల్లూరు జిల్లాలోని బంజరు భూములు

మదరాసు, సెప్టెంబరు 3: నెల్లూరు జిల్లాలోని బంజరు భూములు ఎంతవరకు సాగుబడిక్రింద తెచ్చుటకు వీలగునో అర యుటకు వ్యవసాయశాఖకు సంబంధించిన ఒక ఉద్యోగిని ప్రత్యేకోద్యోగిగా నియ మిస్తూ ప్రభుత్వం ఉత్తరవుచేసినది.

ఆంధ్రదేశ ఉత్పత్తి వినియోగదారుల సహకారసంఘ కార్యదర్శుల సమావేశము

తోట్లవల్లూరు, సెప్టెంబరు 3: కృష్ణా జిల్లా ఉత్పత్తి వినియోగదారుల సహకార సంఘ కార్యదర్శిగారు యీక్రింది ప్రక టన చేయుచున్నారు.

ఆంధ్రదేశములోని ఉత్పత్తి వినియోగ దారుల సహకారసంఘముల కార్యదర్శుల సమావేశం యీనెల 5 న భీమవరంలో జరుగును. కృష్ణాజిల్లా ఉత్పత్తి వినియోగ దారుల సహకారసంఘ కార్యదర్శులసమా వేశం బెజవాడ మాజియమ్ హాలువద్ద ఈ నెల 7 న జరుగును.

ఆంధ్రపేపర్ మిల్స్

కార్మికతగవు పరిష్కారం

మదరాసు, సెప్టెంబరు 4: రాజమండ్రి లో నున్న ఆంధ్ర పేపరు మిల్సు యజ మానులకు కార్మికులకు తగవు వచ్చినందున ప్రభుత్వం వారు నియమించిన పరిష్కర్త యూ, గోదావరి జిల్లా జడ్జి విచారణ చేసి యీదిగువ శిఫారసులు చేసెను:—

1-1-47 తేదీనుండి ఆడ కూలీల జీతాలు దినము కు 4 అ. నుండి 6 అ. పెంచి, మగ కూలీల జీతాలు పెంచకుండా 6 అ. చొ॥న ఉంచుట న్యాయం కాదుకనుక 16-8-47 తే నుండి మగ కూలీలకు గూడ పెంచి 9 అ. చొ॥న యివ్వాలి. ఇతరుల జీతాలు పెంచ నవసరం లేదు. ప్రస్తుతం మిల్లు ఆర్థిక స్థితిని బట్టి జీతాలు స్థిర నిర్ణయం చేయుట గాని పెంచుట గాని వీలు లేదు. కరవు భత్యం ఇప్పుడిస్తున్నదే 16 చాలును. 8 నెలలు సర్వీసు అయినాక ఉద్యోగం స్థిరమయినట్లు ఎంచవలెను.

మదరాసులో జరుగనున్న అ. భా. ఖాదీ గ్రామీక ఖాదీ ప్రదర్శనానికి జిల్లాల నుండి రావలసిన వాలంటీరులు అప్పుడే వచ్చి శిక్షణ పొందుచున్నారు కనుక యింకను ఎక్కువ మంది రా నవసరం లేదని అధ్య క్షులు ఎం. కె. వి. రెడ్డి గారు ప్రకటించు చున్నారు.

ఆంధ్రరాష్ట్ర రాజకీయ మహాసభ

కార్యక్రమ వివరాలు

ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘ కార్యదర్శి ఇట్లు ప్రకటన చేస్తున్నారు.

మద్రాసులో యీనెల 7,8 తేదులందు జరుగనున్న రాష్ట్ర రాజకీయ మహాసభ ఏర్పాటుకు చాలా తక్కువ వ్యవధితో, ఆహ్వాన సంఘం వారు పూనుకోవలసివచ్చి నందునను, యింకా అనేక యితర యిబ్బం దులవల్లనూ అందరు ప్రతినిధులకు ప్రత్యే కంగా ఆహ్వానాలు, సభా కార్యక్రమ వివరాలు పంపలేక పోతున్నారు. కాన ప్రతినిధులు, కాంగ్రెసు నాయకులు సేవ కులు, సంఘాలు యిదే ఆహ్వానంగా భావించి సభకు విచ్చేయ గోరుచున్నాము. ప్రయాణ సౌకర్యాల నిమిత్తం 6 వ తేదీ ఉదయం బెజవాడలో 5 గంటలకు బయలు దేరి తెనాలి, చీరాల, ఒంగోలు స్టేషన్లలో ఆగేట్లు స్పెషల్ ట్రైను ఏర్పరచాము.

ప్రతినిధులు మద్రాసు వచ్చిన పిమ్మట ఆహ్వాన సంఘ కార్యాలయంలో రెండు రూపాయలు రుసుం చెల్లించి ప్రతినిధి టిక్కెట్లు పొందవలెను.

మహాసభ కార్యక్రమ వివరాలు

సెప్టెంబరు 7 వ తేదీ:—ఉదయం 6 గం టలకు రామస్వామి మొదలియార్ సత్రం వద్ద నుంచి ప్రభాత భేరి బయలుదేరి 7 గం టలకు యస్. ఐ. ఏ. ఏ. మైదానం చేరు తుంది. 7-5 గంటలకు మహాసభాధ్యక్షుని చే పతాకవందనోత్సవము. 7-30 గంటలకు కాంగ్రెసు సేవాదళ విన్యాసాలు 8-30గం॥ నుండి విషయనిర్ణయసభ. సాంత్రం 2-30 గంటలకు పచ్చయప్పాస్ నుండి సాల్ట్ కొటార్సు నేతాజీ సుభాస్ చంద్రబోస్ రోడ్ పారిస్ కార్నరు మీదుగా వెక్కు తిరిగి రత్న బజారు, జనరల్ హాస్పిటల్ మీదుగా మహాసభాస్థలం యస్. ఐ. ఎ. ఎ. మైదా నంవరకు ఊరేగింపు.

సాయంత్రం 5 గంటలకు మహాసభ ప్రారంభం. మహిళా కాంగ్రెసు సేవాదళం వారిచే ప్రార్థనా గీతం, స్వాగతోపన్యా సం, ప్రారంభోపన్యాసం, అధ్యక్షోపన్యాసం, రాత్రి 9-30 గంటలకు బుర్రకథ.

సెప్టెంబరు 8 వ తేదీ: ఉదయం 8 నుండి విషయ నిర్ణయసభ. సాయంత్రము 3 20 గంటలనుండి మహాసభ. తీర్మానాల పై చర్చలు. అధ్యక్షుని ఉపసంహారోపన్యా సము. వందన సమర్పణ. రాత్రి 9.30 గం టలకు నంద్యాల నేతాజీ నాట్యమండలి వారిచే లాల్ ఖిల్లా నాటకప్రదర్శనము.

ఫిల్ము తీయడానికి ఏర్పాట్లు

సభకు సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తి అయ్యాయి. మూరు మార్కెటు వెనకనున్న మైదానంలో పెద్ద పెండాలు నిర్మించబడింది. మహాసభ జరుగు స్థలముకు దేశోద్ధారక నగర్ అని పేరు పెట్టారు. మహాసభలో ప్రవేశించడానికి గల మూడు ద్వారాలకు ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాల కృష్ణయ్య, సర్దార్ దండు నారా యణ రాజు, నాగేశ్వరరావు పంతులు గార్ల పేర్లు పెట్టారు, సభావేదికకు ఆగస్టు విప్లవ వీరుల స్మారక మంటపము అని పేరిడినారు.

మహాసభకు ఆంధ్ర దేశంలోని నలు వైపుల నుండి వేలకొలది ప్రజలు రానున్నారు. మహాసభ ప్రతినిధులంతా 7 వ తేదీ వుదయానికి మద్రాసు చేరాలి. విషయ నిర్ణయ సంఘ సభ్యులు 6 వ తేదీ సాయం త్రానికే మద్రాసు చేరాలి. సభకు వచ్చే వారి సౌకర్యార్థం బెజవాడ నుండి స్పెషల్ రైలు ఏర్పాటు చేయబడింది. యీరైలు బెజవాడ స్టేషన్‌లో 6 వ తేదీ వుదయం 5 గంటలకు బయలు దేరుతుంది. యీరైలులో ప్రయాణం చేయ దలచిన వారు వెంటనే బెజవాడలోని, ఆంధ్ర రాష్ట్ర కార్యాలయానికి వెళ్లి, ఏర్పాట్లు చేసుకో గోరుతాము. యీ రైలులో 700 మందికి మాత్రమే వసతి వుంటుంది గనుక త్వరపడగోరుతాము. సభకు కనీసం లక్షమంది ప్రజలైనా హాజరౌతారని తలంచుచున్నాము. యితర ప్రాంతములనుండి వచ్చేవారికి బసలు యిబ్బంది కలుగకుండా చూచేదానికి ఆహ్వానసంఘం, శాయశక్తు లా చూస్తుంది.

ఆంధ్రదేశంలోని అనేక జిల్లాలనుండి, యిప్పటికప్పుడే 800 మంది వలంటీర్లు వచ్చారు. వీరు గాక మద్రాసులో 700 మంది వలంటీర్లుగా చేరి శిక్షణ పొందు చున్నారు. 19 జతల, ఎద్దుల పూన్చిన అలంకృతమైన రథముపై అధ్యక్షుని వూరే గింపు ఏర్పాటు చేయబడింది. వూరేగిం పులో, ఏనుగులు, ఒంటెలు, గుర్రాలు, సైకిలు దళాలు, వగైరాలుగూడ ఏర్పాట్లు చేయబడుతున్నది.

సభను ఫిల్ము తీయడానికి ఏర్పాట్లు పూర్తిఅయినాయి.

ఆంధ్రరాష్ట్ర మహిళాసభ

ఆంధ్రరాష్ట్ర మహిళా కాంగ్రెసు కార్యదర్శి శ్రీమతి ద్రోణంరాజు లక్ష్మి బాయమ్మగారు ఇలా ప్రకటన చేస్తున్నారు. ఆంధ్ర రాష్ట్ర రాజకీయ మహిళాసభ సెప్టెంబరు 8, 9 తేదుల్లో మద్రాసు నగరంలో జరుగును. శ్రీమతి బి కామేశ్వ రమ్మగారు అధ్యక్షత వహింతురు. శ్రీమతి డి. యస్. విద్యాదేవిగారు ప్రారంభోపన్యా సం చేస్తారు. ఆంధ్ర రాష్ట్రంలోని సోదరీ మణులందరూ, ఈ సందర్భంలో విశే షంగా విచ్చేసి కార్యక్రమాల్లో పాల్గొని, సభలు జయప్రద మొనరించ ప్రార్థన.

ఆంధ్రరాష్ట్ర మహిళా కాంగ్రెసు కార్యవర్గ సమావేశం

6 వ తేదీ మధ్యాహ్నం 1 గం॥ కు పై కార్యవర్గం ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యాలయంలో సమావేశం అవుతుంది. కార్యసంఘ సభ్యులు, వివిధ ప్రాంతా లలో పనిచేస్తున్న మహిళా కాంగ్రెసు అధ్యక్ష కార్యదర్శులు తప్పక దయచేయ గోరుతున్నాను. వారివారి కమిటీ నివే దికలు ఈలోగా పంపవలయును. సేవాదళ శిక్షణ పొందిన దేశసేవికలు రావలసి యుం టుంది. ప్రతినిధులుగా రా గోరువారు రు 2 లు రుసుం చెల్లించాలి. వలంటీర్లకు ప్రతినిధులకు, ఉచిత భోజనవసతి సౌక ర్యాలు ఏర్పాట్లు చేయబడును.

నోటీసు

విశాఖపట్టణము డి॥ ము॥ కోర్టులో

O. S. 162/47.

వాది: కిల్లంపల్లి కొండయ్య.
ప్రతివాది: నాగలపిల్లి పోశాపు.

పై నెంబరు దావాలో వాది ప్రతి వాదిపైని అనకాపల్లి తా॥ విదురుపత్తి గ్రామం తాలూకు సర్వే 114 రు భూమిలో సుమారు య 0-4 ట్లు ఆక్రమించినట్లు దావా దాఖలు చేసియున్నాడు కనుక మీకు ఏ ఆక్షేపణలు వున్నను పైదావా వాయిదా అయిన 12-9-1947 తేదిని పగలు 11 గంట లకు హాజరై కోర్టులో మనవిచేసుకోవలెను.

ఎం. ఆర్. ఆర్. మాధవరావు,
అడ్వకేటు.
విశాఖపట్నం, 30-8-47.

నోటీసు

విశాఖపట్టణము డి॥ ము॥ కోర్టులో

O. S. 189/47.

వాది: దొడ్డి పాపయ్య.
ప్రతివాదులు: 1. పెలూరి వెంకటేశం
2 బుడ్డ అచ్చమ్మ.

పై దావా 1 ప్రతివాది తండ్రిపేర పుట్టబడిన రు 800/-లు అసలు గల 28 3-27 తేదిం పుట్టబడిన స్వా॥ తనఖా దస్తావేజు తీర్మానంనిమిత్తం భూమి రాబట్టు కొనుటకు వాది దావా దాఖలుచేసినాడు. గాన మీకు ఏ ఆక్షేపణలు వున్నను దావ వాయిదా అయిన 12-9-1947 తేదిని పగలు 11 గంటలకు హాజరై కోర్టులో మనవిచేసు కొనవలెను.

ఎం. ఆర్. ఆర్. మాధవరావు,
అడ్వకేటు, విశాఖపట్నము, 30 8-47.

నోటీసు

గుత్తి డి॥ ము॥ కోర్టు

S. C. 123/1947.

వాది: తుమ్మల రంగప్ప సా॥ ముచ్చుకోట తాలూకా తాడిపత్రి.
ప్రతివాది: పుస్తల యంగటప్ప భార్య అంజమ్మ సా॥ చింతకుంట తా॥ [illegible].

ఈ నెంబరు వాదికి ప్రతివాది వ్రాయించి యిచ్చిన ప్రోనోటుపై వాది ప్రతివాదిపైని పై నంబరుగా దావా దాఖలు చేసి వుంటున్నాడు. ఏమి యినా ఆక్షేపణ వున్న యెడల 1947 సం॥రం సెప్టెంబరునెల 16 వ తేదీ పగలు 10 గంట లకు పై కోర్టులో హాజరై తెలుపుకొన వచ్చును. లేనియెడల ప్రతివాది పరోక్ష మందు తీర్మానము చేయబడునని సంగతి ఇందువలన తెలియచేయబడినది.

ఓ. ఐ. ఎస్. రెడ్డి,
వాదివకీలు, 1-9-47.

వేలము నోటీసు

ఫ్యాక్టరీని అద్దెకు నడుపుకొనుటకు యేలం నోటీసు

బనగానిపల్లె స్టేటు నంది వర్గంలో ప్రస్తుతం చక్కగా పనిచేయుచున్న శ్రీ లక్ష్మీ ప్రసన్న జిన్నింగు అండ్ షెల్లింగ ఫ్యాక్టరీని అయిదు సంవత్సరములు నడుపు కొనుటకు అద్దెకు యివ్వబడును.

సవాలుదారు ఆకాంక్షించినచో ఫ్యాక్టరీ తుంగు సొంతకర్చులతో యెడ్ల షెల్లరు గూడా స్థాపించుకొనవచ్చును.

19-9-47 (శుక్రవారం) పగలు 2 గంటల నుండి ఫ్యాక్టరీ ఆవరణలో అద్దెకుగాను యేలం వేయబడును. యేలం వందు పాల్గొన దలచినవారు ముందుగా ఫ్యాక్టరీని పరిశీలన చేసుకొని, షరతులు యితర విషయములు తెలుసుకొనవచ్చును.

చెరువుపల్లె చిన్న తిరుమలరెడ్డి,
మేనేజింగు పార్ట్‌నరు, నందివర్గం, 30-7-47.

డిస్పోజల్సు

అడవి కొయ్య స్లీపర్లు

ఆవడి 502 ట్రాన్స్‌పోర్టేషన్ స్టోర్సు డిపోవద్ద వున్న ఈ క్రింది స్టోర్లను కొని, తీసికొనిపోవుటకు సీలు వేయబడిన టెండరులు కోరబడు చున్నవి.

స్టోర్లు.	మొత్తము.	రిజర్వు ధర
అడవి కొయ్య స్లీపర్లు 6' × 8" × 4½"	10395	ఒకటికి రు 1/-

టెండరుపైన వ్రాయవలసినది. : టెండరు నెం. RCM/C-1/601.
చేరవలసిన ఆఖరు తేది. : 25-9-47 తేది సాయంత్రం 4 గంటలకు.
అంగీకారమునకు ఆఫరులు తెరువబడియుండు చివరి తేదీ:- 24-10-47.

ధరావతు సొమ్ము: టెండరు చేయబడిన మొత్తపు సొమ్ములో 10% ఇంపీరియల్ బ్యాంకు లేక రిజర్వు బ్యాంకు లేక ప్రభుత్వ ఖజానాలో మద్రాసులోని రీజియనల్ కమీషనర్ (డిస్పోజల్సు) వారిపేర డిపాజిటు చేసి, సదరు చలానా లేదా రసీదును టెండరుతో జతపరచి పంపవలెను.

Con 117 ఫారములోని షరతుల ననుసరించి అమ్మకములు జరుగును. సదరు ఫారము, మద్రాసులోని రీజియనల్ కమీషనరు (డిస్పోజల్సు) గారి ఆఫీసులో చూడవచ్చును. Con 117 ఫారంలోని షరతుల నామోదించుచున్నా నని టెండరుదారు టెండరులో స్పష్టముగ తెలుపవలయును.

రెండు టెండరు ఫారములు గల సెట్టు 1-కి 5 రూపాయలవంతున నగదుగా గాని, మనియార్డరు ద్వారా గాని మద్రాసులోని రీజియనల్ కమీషనరు (డిస్పోజల్సు) వారికి చెల్లించి ఖాళీ టెండరు ఫారములను బడయవచ్చును. టెండరు రుసుము వాపసు చేయబడదు. టెండరు ఫారము, ఒకరిది మరియొకరికి మార్చుకొనగూడదు.

రీజియనల్ కమీషనరు (డిస్పోజల్సు) యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగు, ఎస్ప్లనేడ్, మద్రాసువారి చిరునామాకు డబుల్ సీలు వేసిన కవర్లలో టెండరులు పంపబడవలెను. టెండరు పూర్తిగాని, కొంతభాగముగాని, వారి యిష్టానుసారము కేటాయించు నధికారము వారికి గలదు. అట్లు వారుచేయు కేటాయింపు ఖాయముగ నుండును.

ఈ ఆఫీసు విజిటర్సు రూములో, టెండరు నిలుపుదలచేసిన తేదీకి మరుచటిరోజు ఉదయము 11 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షమున టెండర్లు తెరవబడును.

డెలివరీ సదరు స్థలమువద్దనే యివ్వబడును. ఆఫరులు అంగీకరింపబడిన 30 రోజుల లోపుగ స్టోర్లను తీసికొనిపోవుట పూర్తి కావలెను.

మద్రాసులోని రీజియనల్ కమీషనర్ (డిస్పోజల్సు) గారికి దరఖాస్తు చేసి స్టోర్లను ముందుగా తనిఖీ చేసుకొనుటకు అనుమతి పత్రములను పొందవచ్చును.

రిజర్వు ధరకన్న తక్కువగా పంపు ఆఫర్లు అంగీకరించబడవు.

రీజియనల్ కమీషనర్ (డిస్పోజల్సు) సదరన్ సర్కిల్
యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ్, ఎస్ప్లనేడ్, మదరాసు.

డిస్పోజల్సు

మిగిలిపోయిన అమెరికన్ స్టోరుల వేలపు అమ్మకము

అమ్మకపు స్థలము:— యుసాస్ డిపో, హోబోకెన్, జి. ఇ. ఎస్. యార్డు, హైడ్ రోడ్, కిద్దర్‌పూర్.

తేది, సమయము:— 1947-వ సంవత్సరము సెప్టెంబరు 15-వ తేది సోమవారము ఉదయము 10 గంటలకు.

స్టోరులున్న స్థలము:— 2, 4, 6, 7, 9, 10 నెంబర్ల హోబోకెన్ వేర్‌హౌసెస్, హైడ్ రోడ్, కిద్దర్‌పూర్.

వేలముదారులు:— మెసర్సు చౌరింగీ సేల్సు బ్యూరో లిమిటెడ్., కలకత్తా.

స్టోరులు:—

వేర్‌హవుస్ నెం 2. కామోఫ్లేజ్ సెట్లు, రబ్బరు చాపలు, పీచు బోర్డులు, ముతక కాన్వాసు, బ్రేక్ లైనింగు, ఇన్సులేషన్, కార్కులు, త్రాళ్లు, ఇంజన్ ఆయిల్, పెయింట్లు, రసాయనములు, మెరైన్ ఎక్విప్‌మెంటు, నాన్-ఫెర్రస్ మెటల్సు వగైరా.

వేర్‌హవుస్ నెం 4. ఫైర్ ఎక్స్టింగ్విషర్లు, ఎలక్ట్రిక్ బల్బులు, జనరేటర్లు, లితో పేపరు, టిన్‌స్మిత్ ఎక్విప్‌మెంటు, లాబొరేటరీ సెట్లు, సైన్ పెయింటింగ్ ఎక్విప్‌మెంటు, సైన్ రిప్రొడక్షన్ కిట్లు, క్లాత్ వైర్, వగైరా.

వేర్‌హవుస్ నెం 6. చిన్న పనిముట్లు, రంపములు మొదలైన చేతిపనిముట్లు, కమ్మరుల పనిముట్లు, వడ్రంగుల పనిముట్లు, మెషీను పనివారల పనిముట్లు, సోల్డరింగు సెట్లు, జాక్సు, అకురాళ్లు, డ్రిల్లులు, సుత్తెలు, రెంచీలు, స్క్రూడ్రైవర్లు, గొడ్డళ్లు వగైరా.

వేర్‌హవుస్ నెం 7. రకరకాల పంపులు, ఫైర్ ఎక్స్టింగ్విషర్లు, చేతితో పనిచేసే వించీలు, కంప్రెసర్లు, వాటర్ ప్యూరిఫికేషన్ యూనిట్లు, హైడ్రో-క్లోరినేషన్ యూనిట్లు, వాటర్ హీటర్లు, వాటర్ స్టోరేజి టాంకులు, కాన్వాసు బోట్లు, స్ప్రేయర్లు, ఔట్ బోర్డు మోటార్లు, పవర్ యూనిట్లు, పారిస్ గ్రీన్, వగైరా.

వేర్‌హవుస్ నెం 9. ఎలక్ట్రోడ్లు, వెల్డింగు రాడ్లు, బోల్టులు, నట్లు, రివెట్లు, వాషర్లు అనేక రకాలలో న్యూమాటిక్ టూల్సు, హార్డువేర్ ఫిట్టింగులు వగైరా.

వేర్‌హవుస్ నెం 10. హోస్ పైపులు, ఫ్లాష్ లైట్లు, చిన్న పనిముట్లు, జనరేటర్లు వగైరా.

న్యూఢిల్లీ, కాన్పూర్, బొంబాయి, మద్రాసులలోని డిస్పోజల్సు ఆఫీసులలో గాని, కలకత్తా యు. ఎస్. టి. డి. లో గాని రు 3/-లకు కొరకు మా C/US/TEN/41 నెంబరు కేటలాగులో స్టోరుల పూర్తివివరములు తెలుపబడియున్నవి. ఆ కేటలాగు నున్నవారు ఒక్కరే 1947-వ సంవత్సరము సెప్టెంబరు 10, 11, 12 తారీఖులలో వరుసగా ఉదయము 10, మధ్యాహ్నము 12 గంటల మధ్య, మధ్యాహ్నము 1-30, సాయంత్రము 4 గంటల మధ్య (I. S. T.) స్థలమువద్దనే స్టోరులను చూచుకొనుటకు అనుమతి యీయబడుతారు.

కేటలాగులో వివరించిన ప్రకారము ప్రతి వేర్‌హవుస్‌లోని స్టోర్లు కే లాటుగా అమ్మబడును.